# <u>సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.29-11-2024 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 21-11-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## <u>ఎ జెం డా</u>

1/246- ది.28-08-2024 బుధవారం నాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/247- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/248- జక్కంపూడి కాలనీలో పారిశుద్ధ్య పనులను కాంట్రాక్టు పద్ధతిపై 41 మంది కార్మికులతో ఒక సంవత్సర కాలముపాటు నిర్వహించుటకుగాను మరియు ఒక్కొక్క కార్మికునకు ఒక నెలకు Rs.15,000/- + ESI 3.25% + 13% EPF చెల్లించు పద్ధతి పై కౌన్సిల్ వారి తీర్మానము నెం.CR.No.MC/2023-2024/78, తేది:31-07-2023 ప్రకారము e-procurements టెండర్లు పిలవగా M/s.Yeswanth Facility Services, Vijayawada వారు తక్కువ ధర నమోదు చేసియున్నందున, సదరు ఏజెన్సీ వారికి Rc.F2-111712/2022 ది.16-09-2023 ప్రకారము Letter Of Acceptance జారీ చేయడమైనది. సదరు ఏజెన్సీ వారికి పారిశుద్ధ్య పనుల నిర్వహణ నిమిత్తము ఇవ్వబడిన ఒక సంవత్సరపు కాలపరిమితి ది.31-08-2024 నాటికి ముగిసినది.

అందుకారణముగా ది.12-07-2024న గౌరవ కౌన్సిల్ వారు, జక్కంపూడి కాలనీలో పారిశుద్ధ్య పనుల నిర్వహణను 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో కొనసాగించవలసిన అవసరమున్నందున మరియు పారిశుద్ధ్య కార్మికులలకు G.O.Ms.No.36, MA &UD (D) Department, Dt:01-03-2024 ప్రకారము, ఒక్కొక్క వర్కరుకు ఒక నెలకు Rs.21,000/- + ESI 3.25% + 13% EPF చెల్లించు పద్ధతిపై మరియొక సంవత్సర కాలమునకు అనగా ది.01-09-2024 నుండి ది.31-08-2025 వరకు e-procurements టెండర్ల ప్రక్రియ ద్వారా టెండర్లు ఆహ్వానించి కాంట్రాక్టు పద్ధతిపై జక్కంపూడికాలనీలో 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులను నిర్వహించుటకు మరియు అందుకు అయ్యే వ్యయము నెలకు రూ.10,50,982/-లు చొప్పున, ఒక సంవత్సరకాలమునకు అగు వ్యయము మొత్తము రూ.1,26,11,784/-లను విజయవాడ నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను ముందస్తు అనుమతి ఇచ్చియున్నారు.

తదుపరి, జక్కంపూడి కాలనీలో 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులను ఒక సంవత్సర కాలము పాటు నిర్వహించుటకుగాను మరియు ఒక్కొక్క కార్మికునకు ఒక నెలకు వేతనముగా Rs.21,000/- + ESI @ 3.25 % + EPF 13% చొప్పున 41 మందికి ఒక సంవత్సర కాలమునకు అగు వ్యయము మొత్తము రూ.1,03,32,000/-లను e-procurements టెండర్ల ప్రక్రియ ద్వారా టెండర్లు ఆహ్వానించగా M/s.Yeswanth Facility Services, Vijayawada వారు తక్కువ ధర రూ.1,03,74,361.20 లను నమోదు చేసియున్నందున, సదరు ఏజెన్సీ వారికి Rc.F2-110149/2024 ది.21-09-2024 ప్రకారము Letter of Acceptance జారీ చేయడమైనది మరియు ది.29-10-2024న సదరు ఏజెన్సీ వారు అగ్రిమెంట్ ఇచ్చియున్నారు.

కావున, M/s.Yeswanth Facility Services, Vijayawada వారికి కాంట్రాక్టు పద్ధతిపై జక్కంపూడికాలనీలో 41 మంది పారిశుద్ధ్య కార్మికులతో పారిశుద్ధ్య పనులను ది.01-11-2024 నుండి ది.31-10-2025 వరకు నిర్వహించుటకు మరియు అందుకు అగు వ్యయము

రూ.1,03,74,361.20లను విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను, ది.12-07-2024న గౌరవ కౌన్సిల్ వారి ముందస్తు అనుమతితో తీసుకొనబడిన ఆఫీసు వారి చర్యను ఆమోదించ కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.F2-110149/2024)

4/249- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని 63వ డివిజన్ రాజీవ్ నగర్ నందు గల కమ్యూనిటి హాల్ బిల్డింగ్ – 14.20 మీ X 6.20 మీ = 88.40 చ||మీ అనగా సుమారు 933 చ|| అ|| విస్తీర్ణము గల భవనము పూర్తిగా శిధిలమై ఉన్నది, అసాంఘిక శక్తులకు ఆలవాలమై ఉన్నది.

పైన తెలుపబడిన భవనము నిర్మించి సుమారు 35 సంవత్సరములు పైబడి పూర్తిగా శిధిలమై మరమ్మత్తులకు పనికి వచ్చు అవకాశము లేదు కావున ఎటువంటి అపాయములు సంభవించకుండా పడగొట్టి శిధిలములను తొలగించవలసి ఉన్నది. సదరు భవనము నందు ఉపయోగపడు సామగ్రి ఏమి లేనందున జీరో ఖర్చు చెల్లింపు పద్ధతి పై సదరు భవనమును పడగొట్టి శిధిలములను తరలించుకొనిపోవుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి గౌరవ మేయరు గారు తీసుకున్న ముందస్తు చర్యలను ధృవీకరించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది.
(Rc.E11-111475/2024)

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

5/250- విజయవాడ నగరపాలక సంస్థ నందు 2004 సెప్టెంబరు నుండి 31-03-2019 వరకు CPS ఎంప్లాయీస్ గా పని చేస్తున్న వారికి చెల్లించవలసిన CPS ఖాతా ఎంప్లాయీస్ షేర్ వాటా డబ్బులు మరియు ఎంప్లాయర్ షేర్ వాటా డబ్బులు మొత్తం ఆయా ఎంప్లాయీస్ ప్రాన్ ఖాతాకు జమ చేయకపోవడం వలన వారికి ఆర్థిక నష్టం జరుగుచున్నది. కావున పై తెల్పిన విధంగా ప్రతి ఎంప్లాయి యొక్క ప్రాన్ ఖాతాకు జమ చేయవలసిన CPS ఖాతా డబ్బులు వెంటనే జమ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

6/251- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగం, వెహికల్ డిపో తదితర విభాగాలలో మెకానిక్స్ గాను మరియు హెల్పర్లు గాను, గార్డెనర్లు గా పని చేయుచున్న ఆప్కాస్ వర్కర్లకు క్లీన్ ఎన్విరాన్మెంట్ వర్కర్స్ కేటగిరీ-II క్రింద గుర్తించి వారి నెల వేతనం రూ.21,000/-లు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

7/252- BRTS రోడ్డు సత్యనారాయణపురమును ఆనుకొని ఒక సైడు డ్రైన్ ను గతంలో నిర్మాణం చెయ్యడం జరిగింది. ఇది కూడా BRTS రోడ్డు వేసినప్పుడు చెయ్యడం జరిగింది. కానీ, ఆ సైడ్ డ్రైన్ ను అసంపూర్తిగా నిర్మాణం చెయ్యడం వలన మురుగునీరు మరియు వర్షం నీరు పూర్తిగా ప్రవహించక నిల్వ ఉండి దోమలు వృద్ధి చెంది దాని ద్వారా చుట్టు ప్రక్కల ప్రజలకు మలేరియా, టైఫాయిడ్ మరియు డెంగ్యూ వ్యాధులు ప్రబలుచున్నవి. కావున వెంటనే ఆ సైడు డ్రైన్ నిర్మాణం పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

8/253- 33వ డివిజన్ లో ఉన్న AKTP School రాష్ట్రం లోనే చక్కని విద్యను అందించే స్కూల్ గా పేరు తెచ్చుకుంది. కానీ విద్యార్థులకు సరిపడినంత Claas Rooms లేవు. నాడు-నేడు లో భాగంగా క్రొత్త Claas Rooms నిర్మాణం పూర్తి అయినది కానీ పూర్తిగా Class Rooms కి కావలసిన eminities పూర్తి కాలేదు. దానివలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున అదనపు తరగతి గదుల నిర్మాణం తొందరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ ముమ్మనేని వెంకట ప్రసాద్, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

9/254- VMC లోని వివిధ విభాగాల్లో కార్పొరేషన్ కు చెల్లించాల్సినటువంటి పన్నులను చెల్లించకుండా ఉన్న వారిలో ప్రత్యేకంగా సమీక్షలు చేసి VMC ఆదాయాలను రాబట్టాలని ప్రతిపాదిస్తునాను.

10/255- నగరంలో వివిధ ప్రదేశాలలో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

11/256- విజయవాడ నగరంలో ఉన్న యువతీయువకుల క్రీడలు ప్రోత్సహించుటకు నిర్మించబడిన అవుట్ డోర్ & ఇన్ డోర్ స్టేడియం లు నగరపాలక సంస్థ ఆధ్వర్యం లో పూర్తి స్థాయిలో నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/257- విజయవాడ నగరంలో ముఖ్య కూడలి ప్రాంతాలు, జన సంచారం అధికంగా ఉండు ప్రాంతాలలో సంఘ విద్రోహ మరియు అసాంఘిక శక్తుల వలన నగర ప్రజలు రక్షణ పొందుటకు నగరపాలక సంస్థ మరియు పోలీస్ డిపార్టుమెంటు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

13/258- మీడియా ప్రతినిధులను కౌన్సిల్ సమావేశాలలోకి అనుమతించాలి. ప్రజా సమస్యలపై చర్చించే అంశాలపై నగర ప్రజల దృష్టికి తీసుకువెళ్ళే ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను న్యూస్ కవరేజ్ కి అనుమతించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను. గతంలో మీడియా వారిని కౌన్సిల్ సమావేశాలకు అనుమతించటమే కాకుండా Local Channels ద్వారా ప్రత్యేక ప్రచారాలను నగర ప్రజలకు అందించటం జరిగింది.

14/259- విజయవాడ నగరంలోకి మూడు నియోజక వర్గాలలో ఉన్న వార్డు సచివాలయాలలో ఉన్న "అడ్మిన్స్" మూడు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహిస్తున్నారు. షుమారు 5 సంవత్సరాలకు పైబడి విధులలో ఉన్నారు. కావున 3 సంవత్సరాలకు పైబడి విధులు నిర్వహిస్తున్న సచివాలయాల అడ్మిన్స్ ను అంతర్గతంగా బదిలీలు (షఫలింగ్) చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

15/260- విజయవాడ కార్పోరేషన్ పరిధిలో "Horticulture" ను బలోపేతం చేసి వర్కర్లను పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

16/261- విజయవాడ నగరంలో 64 డివిజన్ లలో షుమారు 282 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ప్రతి సచివాలయంలో మన గౌ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి "ఫోటో" ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

17/262- విజయవాడ నగరంలో వీధి దీపాల నిర్వహణ మరియు టైమింగ్స్ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

18/263- విజయవాడ నగరములోని కార్పోరేషన్ UCD విభాగంలో పని చేస్తున్న"సోషల్ వర్కర్స్" మరియు R.P.లు ఎన్నో సంవత్సరాల నుండి ఒకే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారు. ఏళ్ల తరబడి ఒకే చోట పని చేస్తున్నారు. 3 సం.ల పైబడి ఒకే ప్రాంతంలో పని చేస్తున్న C.O లనీ, R.P లనీ మార్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

19/264- విజయవాడ నగరంలో బుడమేరు వరద బాధితులకు వరద వలన ఆస్తి నష్టపోయిన వారందరికీ పూర్తి నష్ట పరిహారం చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/265- విజయవాడ నగరంలో రాబోవు కాలంలో బుడమేరు వరద ముంపు నివారణకు బుడమేరు కట్ట వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

21/266- విజయవాడ నగరంలో కార్పోరేషన్ పరిధిలో ఉన్నటువంటి "స్మశాన వాటికలలో" కర్మ కాండలు చేసుకోవటానికి ప్రజలకు సరైన సదుపాయాలను ఏర్పాటు చేస్తూ అక్రమాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

22/267- డివిజన్ పరిధి లోని పడవులరేవు అజయ్ ట్యూషన్ పాయింట్ వెనుక రోడ్డులో అనేక సంవత్సరాల నుండి ఉపయోగంలో లేని మరుగుదొడ్లు స్థానంలో డివిజన్ కు సంబంధించిన శానిటేషన్ ఆఫీస్ ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

23/268- సెప్టెంబర్ నెలలో విజయవాడలో సంభవించిన వరద ప్రాంతాలను యదాస్థితికి తీసుకురావాలని ఆగిపోయిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

24/269- బుడమేరు లోతును పెంచి బఫర్ జోన్ లో నీటి ప్రవాహం నిరాటంకంగా వెళ్ళు విధముగా ఏర్పాటు చేయాలి. బఫర్ జోన్ అంచుల వెంట సిమెంట్ కాంక్రీట్ తో రక్షణ కట్టలు తగిన ఎత్తులో నిర్మించాలి. బుడమేరు డైవర్షన్ ఛానల్ కెపాసిటీ 35 వేల క్యూసెక్కులకు పెంచాలని కేంద్ర నిపుణుల కమిటీ ఎ.సి మిత్రా కమిటీ వారు బుడమేరు వరద నివారణకు చేసిన సిఫార్సులను తక్షణమే అమలు జరుపుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

25/270- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయము నందు కార్పోరేటర్లు, ఉద్యోగస్తులు, కార్పోరేషన్ కి వస్తున్న ప్రజలు అందరికీ మంచినీరు అవసరం కాబట్టి కార్యాలయము నందు వస్తున్న మంచినీరుకి R.O. Plant ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందరికీ అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

26/271- విజయవాడ నగరంలో వివిధ పాఠశాలలు, పవిత్ర దేవాలయాలకు అతి దగ్గరలో మద్యం షాపులు ఏర్పాటు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు పరచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/272- కేంద్ర ప్రభుత్వం విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పధకం మంజూరు చేయబడి రూ.460 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసినది. నగరంలో ఈ నిధుల ద్వారా స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ ప్రణాళికలు తయారు చేయబడి ఆ ప్రణాళిక నందు పేర్కొన్న 50% అభివృద్ధి పనులు మాత్రమే పూర్తి చేయబడినవి. మిగిలిన 50% పనులు పూర్తి చేయకపోవడం వలన చిన్నపాటి వర్షానికి నగరంలో అనేక డివిజన్లలో డ్రెయిన్లు పొంగి రోడ్లపై వర్షం నీరు ప్రవహించి జలాశయములుగా నిల్వ ఉంటున్నవి. దీనివలన ప్రజలు పలు ప్రమాదాలు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు.

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయబడిన స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పధకం ప్రణాళికలో పేర్కొన్న 100% పనులు పూర్తి చేయుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ సయ్యద్ అలీమ్, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

28/273- విజయవాడ నగర పరిధిలో 3 నియోజక వర్గాలలో వరద ముంపునకు గురైన ప్రాంతాలలో పేద ప్రజలు మరియు మధ్య తరగతి ప్రజలు నివసించుట వలన వారు అపార నష్టం జరిగి ఆర్థికంగా కృంగిపోయి ఉన్నారు. కావున వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలకు

కార్పోరేషన్ కు చెందిన పన్నులను ఒక సంవత్సరం పాటు "పన్నులను మాఫీ" చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

29/274- 40వ డివిజన్ పరిధిలోని RTC వర్కు షాప్ రోడ్డులో సైడ్ డ్రైన్ కోసం గత సంవత్సరంలో అనగా 2023 మార్చిలో శంఖుస్థాపన కూడా చేసినారు కాని ఇప్పటికి పనులు ప్రారంభించలేదు. కావున త్వరితగతిన సైడ్ డ్రైన్ పనులు ప్రారంభించి స్థానిక ప్రజలు ఇబ్బందులను తీర్చగలరని ప్రతిపాదిస్తున్నాను.

30/275- 40వ డివిజన్ పరిధిలో గల బాల భాస్కర్ నగర్ ప్రాంతంలో గతములో కొన్ని రోడ్లు CC రోడ్లుగా కొంతమేర పనులు చేసి పనులు మధ్యలో ఆపడం జరిగినది. దీనివలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. షుమారుగా 5 నెలల నుండి ఇబ్బందిగా పనులు ఆగిపోయినవి. మిగిలిన CC రోడ్ల పనులు పూర్తి చేసి స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తి చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

31/276- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి 40 డివిజన్ లో మంచినీటి సమస్యతో తరచూ స్థానిక ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. లారీ స్టాండ్ లో ఉన్న వాటర్ ట్యాంకు పూర్తి అయినప్పటికీ ఇంకా దానిని ప్రారంభించలేదు. కావున వెంటనే ప్రారంభించి స్థానిక 40వ డివిజన్ ప్రజలకు త్రాగునీటి సమస్యను తీర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

32/277- విజయవాడ నగర పరిధిలోని 40వ డివిజన్ ఆకుల రాజేశ్వర రావు రోడ్డు CC రోడ్డుగా శాంక్షన్ అయినప్పటికీ చాలా కాలముగా పనులు ప్రారంభించడం లేదు. కావున పనులు ప్రారంభించి స్థానిక ప్రజలు ఇబ్బందులు తీర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

33/278- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా సరిగ్గా జరగడం లేదు. కుళాయిలో వచ్చే నీరు వాసన, మట్టితో కూడిన నీరు మరియు ఆకుపచ్చ రంగులో వస్తున్నాయి. దీనివలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారు. నూతనంగా నిర్మించిన Water Tank ను త్వరగా ప్రారంభించవలసినదిగా కోరుచున్నాను. మంచినీటి శుద్ధిపై తగిన చర్యలు తీసుకోవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ వెంకట సత్యనారాయణ, 18వ వార్డు మెంబరు & YSRCP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

34/279- విజయవాడ నగరం దినదినాభివృద్ధి చెందుతున్న విషయమును దృష్టి నందుంచుకొని ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి ఫ్లై-ఓవర్స్ (బ్రిడ్జిలు) నిర్మించుటకు ఒక సమగ్ర సర్వే చేసి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

35/280- డివిజన్ లో పలుచోట్ల మంచినీరు సరిగా రావటం లేదని మురికిగా ఎర్రగా వస్తున్నాయని complaint చేస్తున్నారు. దీనిపై చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

36/281- కంచుకోట వారి వీధిలో మా డివిజన్ లో మహిళను కుక్క కరిచింది. అదేవిధముగా చాలామంది, కుక్కలు పిల్లల వెంటపడుతున్నాయని complaint చేస్తున్నారు. మేము చర్యలు తీసుకోవటం లేదు, పట్టించుకోవటం లేదని వారు అనుకుంటున్నారు. కాబట్టి కార్పోరేషన్ లో సచివాలయ సిబ్బంది ద్వారా లేదా మైక్ అనౌన్స్మెంట్ ద్వారా కుక్కలపై మనము తీసుకుంటున్న చర్యలు వివరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

37/282- కాలనీ లో 50% contribution పై sanitary workers ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. కాలనీ వారు OK చెప్పి వారు 50% pay చేయుటకు రెడీగా ఉన్నా ఇంకా వర్కర్స్ ని ఏర్పాటు చేయలేదు. కావున వారిని వెంటనే ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/283- దీపం-2 పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితముగా సంవత్సరమునకు 3 సిలెండర్లు రాష్ట్ర ప్రభుత్వము వారు అందించినందుకు మహిళల తరపున గౌ. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఈ కౌన్సిల్ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతిపాదించడమైనది.

39/284- డివిజన్ లో UGD క్లీన్ చేసినప్పుడు ఎక్కువ మ్యాన్ హోల్స్ లో sanitary pads ఎక్కువగా వస్తున్నాయి. చాలామంది toilets లో saniary pads వేయడం వలన ఈ రకమైన ఇబ్బంది పడుతున్నాము. కావున friday dry day ఎలా చేస్తునారో అలాగే ఇంటింటికీ అపార్టుమెంట్స్ కి వెళ్లి కార్పోరేషన్ సిబ్బందితో ప్రతి డివిజన్ లో awarness programme చేస్తే ప్రజలలో కొంచమైనా మార్పు వస్తుందని UGD Over flow కొద్దిగా అయినా తగ్గించవచ్చు అని ప్రతిపాదించుచున్నాను.

40/285- డివిజన్ లో UGD Problem ఎక్కువగా ఉంది. ఎప్పటికప్పుడు clean చేసినా మరలా అలాగే over flow అవుతున్నది. కావున దీనికి permenant solution గా over flow అవ్వకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

41/286- 8వ డివిజన్ లో ఇజ్రాయిల్ పేట లో పబ్లిక్ బోర్స్ రిపేర్ లో ఉన్నవి. దాదాపు సంవత్సర కాలము నుండి రిపేర్ చేయమని అడుగుతున్నాను. ఇప్పటివరకు material రాలేదు అని ఆలస్యము చేస్తున్నారు. స్థానిక ప్రజలు నీటి కొరకు ఇబ్బంది పడుతున్నారు. కావున వెంటనే బాగు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

42/287- డివిజన్ లో పార్కులను ఆహ్లాదకర వాతావరణములో illegal activities జరగకుండా పర్యవేక్షణ లోపము లేకుండా maintain చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

43/288- 8వ డివిజన్ లో Minerva Grand వెనకాల ఆదర్శ్ వీధి రోడ్డుకి శంఖుస్థాపన చేసి దాదాపు సంవత్సరము దాటినది. దానిని వెంటనే మొదలు పెట్టవలసినదిగా అదేవిధముగా డివిజన్ లో శంఖుస్థాపన చేసిన రోడ్లను వెంటనే వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

44/289- 8వ డివిజన్ లో పిన్నమనేని క్లినిక్ కి మదర్ థెరిస్సా విగ్రహము వైపు నుండి right side ఉన్న సైడ్ డ్రైన్స్ కి సిమెంట్ బిళ్ళలు (రాళ్ళు) cover చేసి ఉన్నాయి. వాటిని తీసి silt తీయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి ఎన్.డి.ఎస్. సత్యనారాయణ మూర్తి (శర్వాణి మూర్తి), 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

45/290- 33వ డివిజన్ లో ఉన్న చిన్న సందులలో platform బండ్లు పెట్టి వదిలి వేస్తున్నారు. దీనివలన అత్యవసర సమయం అనగా రాత్రి వేళల్లో అంబులెన్స్ ఈ వీధుల లోకి రాలేక పోతున్నది. దీనివలన ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. కావున Town Planning అధికారులు ప్రతి సందులో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న platform బండ్లు మరియు ప్రతి సందు మార్జిన్ లో ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా ఉండేలా ప్రణాళిక తయారు చేసి చర్యలు తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను.

46/291- 33వ డివిజన్ లో ఉన్న సందులలో ఎక్కువ శాతం 18 అడుగుల రోడ్లు ఉంటాయి. రకరకాల కంపెనీల cables అడ్డదిడ్డంగా వెయ్యటం వలన సందులలో vehicles తిరగటం చాలా కష్టంగా ఉంటున్నది. కావున ఈ రకమైన cables wires ను ఒక పద్ధతి ప్రకారం కనెక్షన్స్ ఇచ్చేలా ప్రతిపాదిస్తునాను.

47/292- 33వ డివిజన్ లో చాలా సందులు 18 అడుగుల లోపు ఉంటాయి. ఈ వీధులలో చెట్లు బాగా పెరిగిపోయి రోడ్లను పూర్తిగా కప్పివేశాయి. దీనివలన street light లను చెట్టు కొమ్మలు కప్పివేయటం వలన చీకటిగా ఉండి ఆకతాయిలకు అడ్డాగా మారుతున్నాయి. ఈ చెట్ల కొమ్మలను కొట్టించి light పడే విధంగా చెయ్యమని ప్రజలు కోరుతున్నారు. కావున డివిజన్ లో ఉన్న ప్రతి సందులో ప్రజలకు ఇబ్బంది కలిగించే మరియు రోడ్డుకు ఒక వైపు నుంచి ఇంకొక వైపునకు జరిగిన చెట్టు కొమ్మలను సత్వరమే కొట్టించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

48/293- మునిసిపల్ పాఠశాల లలో part time contingent sweepers గా పని చేయుచున్న వారికి గత కొన్ని సంవత్సరములుగా కేవలం రూ.4,000/-లు మాత్రమే ఇస్తున్నారు. వారి జీతం కనీసం రూ.10,000/-లు వరకు పెంచవలసినదిగా కోరుచున్నాను. కొన్ని పాఠశాల లలో షుమారు 20 నుండి 30 గదుల వరకు ఉదయం 8-00 గంటల నుండి సాయంత్రం 6-00 గంటల వరకు పని చేయుచున్నారు.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

49/294- 49వ డివిజన్ లో వీధి పేర్లు తెలిసేలా సూచిక బోర్డులు పెట్టాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

50/295- 38వ డివిజన్ నందు 113 సచివాలయం మల్లిఖార్జున పేట నందు కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే పూర్తి చేసి యున్నారు. ఫస్ట్ ఫ్లోర్ ను పాక్షికముగా పూర్తి చేసి యున్నారు. ఈ భవనమును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఉపయోగములోకి తీసుకుని రావల్సిందిగా కోరుచున్నాము. మా 38వ డివిజన్ అభివృద్ధిలో తోడ్పడవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

51/296- 38వ డివిజన్ నందు 119 సచివాలయ పరిధిలో గల వాటర్ లైను, డ్రైనేజీ లైను, శానిటరీ కార్యాలయం పనులు పాక్షికముగా పనులు పూర్తి చేసి, ఈ పనులను పూర్వం ప్రభుత్వం "గడప గడపకు మన ప్రభుత్వం" ప్రోగ్రామ్ నందు ఉంచి పాక్షికముగా మాత్రమే పనులు పూర్తి చేసి యున్నారు. కావున ఈ పనులను సాధారణ నిధుల జాబితాలోకి తీసుకుని త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు ఉపయోగం లోకి తీసుకుని వచ్చి, 38వ డివిజన్ అభివృద్ధిలో తోడ్పడవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

52/297- 38వ డివిజన్ నందు 159 సచివాలయం నందు గల ఇస్మాయిల్ వీధి, CSI చర్చి వీధి, బోరుగడ్డ వారి వీధి నందు రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణములు పాక్షికముగా చేసి నిలిపివేసి యున్నారు. గత ప్రభుత్వంలో "గడప గడపకు మన ప్రభుత్వం" నందు గల ప్రోగ్రామ్ లో నిధులు మంజూరు చేసి పనులు పాక్షికముగా చేసి నిలిపివేసి యున్నారు. కావున ఈ పనులను సాధారణ నిధులు పరిధిలోకి తీసుకుని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు, 38వ డివిజన్ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

53/298- 4వ డివిజన్ అనేక కాలనీల యొక్క సముదాయము. విస్తీర్ణములో చాలా పెద్దది. పారిశుధ్య కార్మికులు తగినంత మంది లేనందున డివిజన్ లో అనేక ప్రాంతాలు చెత్తమయముగా ఉండి దుర్గంధం వెదజల్లుచున్నవి. ఈ పారిశుధ్య కార్యక్రమములు సక్రమముగా లేకపోవుట వలన అనేకమయినటువంటి వ్యాధులు తలెత్తుతున్నవి. కావున, 4వ డివిజన్ యందు పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుటకు తగినంత సిబ్బందిని సమకూర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

54/299- 4వ డివిజన్ లో అనేక కాలనీలలో UGD మ్యాన్ హోల్స్ నిరంతరము పొంగిపొర్లుచున్నవి. దీనివలన రోడ్లు అన్నియు వాహనముల రద్దీ వలన UGD మ్యాన్ హోల్స్ నుండి వచ్చిన వ్యర్ధములు రోడ్డు మొత్తం వ్యాపించి దుర్గంధము వెదజల్లుచున్నది. పాదచారులకు మరియు నివాసితులకు మిక్కిలి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నవి. కావున సదరు మ్యాన్ హోల్స్ ఎల్లప్పుడూ ఎందుకు పొంగుచున్నవీ కారణం తెలియటంలేదు. కారణం కనుగొని మ్యాన్ హోల్స్ పొంగకుండా చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/300- రాణిగారితోట నుండి 4వ డివిజన్ యందు పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుటకు ఉదయం 5-00 గంటలకు వచ్చుచుండగా నేషనల్ హై వే యందు ఆక్సిడెంట్ జరిగినది. వారికి గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేయటం జరిగినది. వారిలో కొద్దిమందికి తీవ్ర గాయములు అయినవి. కావున, మానవతా దృక్పధంతో నగరపాలక సంస్థ వారికి ఆర్థిక సహాయం చేయవలసినదిగా మరియు వారికి భీమా వచ్చునట్లుగా Advocate ను ఏర్పాటు చేయుటకు మరియు వారికి జీతముతో కూడిన సెలవులు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

56/301- విజయవాడ నగరపాలక సంస్థ పాఠశాలలు, హై స్కూల్స్ నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ-విద్యార్థులకు క్రీడా నైపుణ్యం వెలికి తీయుటకు వివిధ క్రీడా మరియు సాంస్కృతిక పోటీలు జనవరి-2025 సంక్రాంతి పండుగ సెలవు దినాల సందర్భముగా నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

57/302- విజయవాడ నగరంలో వివిధ హెూటల్స్, రెస్టారెంట్లు, ఆహార సప్లయి ఫుడ్ కేంద్రాలలో అందిస్తున్న ఆహార పానీయాలలో జరుగుచున్న ఫుడ్ పొల్యూషన్ ను నివారించుటకు అవసరమైన ఫుడ్ పొల్యూషన్ నియంత్రణ ఇన్స్పెక్టర్ పోస్టులను నియమించి భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

58/303- విజయవాడ లో వున్న వార్డు సచివాలయాలలో ఉన్న అడ్మిన్స్ మరియు సెక్రటరీస్ చాలా కాలం నుండి ఒకే చోట ఉండటం వలన ప్రజలతో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ సచివాలయాలకు వచ్చిన ప్రజలతో దురుసుగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయటంలో నిర్లక్ష్యం వహిస్తూ బాధ్యతారాహిత్యంగా ఉండటం వలన ఈ ప్రభావం స్థానిక శాసన సభ్యులపై పడుచున్నది. వీరి ప్రవర్తన వలన NDA ప్రభుత్వమునకు చెడ్డ పేరు వస్తున్నది కావున వారిని ఒక చోట నుండి మరోచోటికి Shuffling చేయగలరని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

59/304- విజయవాడ నగరంలో 2018 లో అర్హులైన పేదవారికి "టిడ్కో" ఇళ్ళు కేటాయించి 25 వేలు, 50 వేలు DD లు తీసి డబ్బులు కట్టించుకుని గృహాలు కేటాయించినారు. కానీ ఇప్పటివరకు ఆ గృహాలు అర్హులకు కేటాయించలేదు. కావున పాతవారికి అర్హులకు తిరిగి "టిడ్కో" గృహాలు కేటాయించి వారితో గృహప్రవేశాలు చేయించే విధంగా ప్రతిపాదన ఆమోదించి తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

60/305- 17వ డివిజన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిల్ట్ బాగా నిండిపోయి ప్రతి రోడ్డు కూడా డ్రైనేజీ పొంగి స్థానిక ప్రజలు జ్వరాలు, మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. కావున త్వరితగతిన (త్వరగా) పనులు కంప్లీట్ చేయాలని ప్రతిపాదించడం జరుగుతుంది. ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:**

61/306- విజయవాడ పశ్చిమ నియోజక వర్గ పరిధి ముఖ్య వాణిజ్య కేంద్రాలకి అతి చేరువలో ఉన్న మహాత్మా గాంధీజీ నగరపాలక సంస్థ పార్కు నందు పురాతన భవనంలో గ్రంధాలయం నిర్వహించబడుచున్నది. ఈ గ్రంధాలయ సేవలను నివాస ప్రజలు విరివిగా వినియోగించు చున్నారు.

నేటి ఆధునిక డిజిటల్ యుగంలో నిరుద్యోగ యువకులు విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలకు అవసరమైన విజ్ఞాన పరిజ్ఞానం పెంపొందించుటకు అవసరమైన ఆధునిక డిజిటలైజేషన్ తో కూడిన సాంకేతిక గ్రంధాలయమును ఏర్పాటు చేయుటకు ఈ స్థలంలో అవసరమైన నూతన భవనమును నిర్మించి గ్రంధాలయమును ఏర్పాటు చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/307- విజయవాడ నగరంలో ఇటీవల బుడమేరు వరదముంపు ఏర్పడి నగరంలో అనేక డివిజన్ ప్రజలు షుమారు 15 రోజులు తీవ్ర భయాందోళనలకు గురై మానసిక క్షోభకు గురి అయినారు. అటువంటి పరిస్థితులలో కూడా నగరపాలక సంస్థ ఉద్యోగ కార్మికులు తమ ప్రాణాలను త్యజించి నగర ప్రజలు కలరా, మశూచి, టైఫాయిడ్, డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులకు గురి కాకుండా నివారించుటకు తీవ్రంగా కృషి చేస్తూ అపారమైన సర్వీసులు అందించినారు.

కావున ఇంటువంటి పరిస్థితులలో కూడా విధులు నిర్వహించిన దిగువ స్థాయి కేడరు ఉద్యోగులు శానిటేషన్, మలేరియా, వాటర్, డ్రైనేజీ వంటి సెక్షన్ కార్మికులకు ఒక నెల

వేతనం బోనస్ వేతనంగా చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

63/308- విజయవాడ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ వాటర్, డ్రైనేజీ వీధి దీపాలు లైటింగ్ విభాగాలలో ఉద్యోగ కార్మిక సిబ్బంది అవసరానికి తగిన విధంగా లేకపోవడం వలన ఆయా విభాగాలలో అత్యవసర సర్వీసులు నిర్వహించుటకు తీవ్ర ఆటంకాలు ఏర్పడడం జరుగుతుంది. దీనివలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగాలలో అవసరాలకు అనుగుణంగా సకాలములో అత్యవసర సేవలు అందించుటకు తగిన అదనపు సిబ్బందిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

64/309- విజయవాడ నగరంలో బుడమేరు వరదముంపు ఉధృతంగా ఏర్పడటం వలన ముంపు ప్రభావిత ప్రాంతంలో నివసిస్తున్న శానిటేషన్ ఆప్కాస్, ప్రైవేట్ కాంట్రాక్టు కార్మికులు విధులకు హాజరు అవుటకు తీవ్ర అంతరాయమేర్పడి విధులకు హాజరు కాలేక పోవడమైనది. వరదముంపు ప్రభావం వలన ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లినది. ఈ సమయంలో విధులకు హాజరు కాని కారణంగా కార్మికులకు వేతనాలు చెల్లించబడలేదు. దీనివలన వారి జీవనం కడు దుర్భరంగా మారి వడ్డీ వ్యాపారులను ఆశ్రయించవలసిన స్థితి ఏర్పడినది.

కావున ప్రకృతి వైపరీత్యం వలన జరిగిన విపత్తు కారణంగా ఆ సమయంలో విధులకు హాజరు కాని కార్మికులకు వేతనాలు చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/310- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, కార్మికులు ప్రమాదాలకు గురై అర్ధాంతరంగా మరణించిన గాని లేక విధులు నిర్వహించుటకు శరీరం సహకరించని విధంగా తీవ్ర ప్రమాదాలకు గురి అయిన కార్మికులు వారి కుటుంబాల జీవనోపాధి నిమిత్తం ఆయా కుటుంబ సభ్యులకు అత్యవసరంగా ఉపాధి అవకాశం కల్పించుట ద్వారా ఆయా కుటుంబాలను ఆ ప్రమాద స్థితి నుండి కాపాడి జీవన భృతి కల్పించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

66/311- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ సెక్షన్ లలో పని చేస్తున్న ఉద్యోగ కార్మికులు ప్రమాదాలు సంభవించి అకస్మాత్తుగా మరణించిన సందర్భములో వారి కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక క్షోభకు గురి అవుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం ప్రమాద కారణంగా మరణించిన ఉద్యోగ, కార్మికులకు చెల్లించవలసిన ప్రమాద ఎక్స్ గ్రేషియా పైకం నగరపాలక సంస్థ కమీషనరు గారికి ఉన్న విశేష అధికారులు ఉపయోగించి మరణించిన ఉద్యోగ కార్మికుల కుటుంబాలకు 24 గంటల లోగా ఎక్స్ గ్రేషియా చెల్లించబడునట్లు తగు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

67/312- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న సందర్భముగా ప్రమాదాలకు గురై ఉద్యోగ, కార్మికులు మరణిస్తున్నారు. ఆ విధంగా అర్ధాంతరంగా మరణించిన ఉద్యోగ, కార్మికుల కుటుంబ సభ్యులకు ప్రమాద భీమా 25 లక్షల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ M.L.A., గారి ప్రతిపాదనలు:</u>**

68/313- ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కుందా వారి కండ్రిక కాపురస్తులు మద్దంశెట్టి (లేటు) నాగేశ్వర రావు గారి కుమారుడు మద్దంశెట్టి వీరాంజనేయులు దాఖలు చేసుకున్న అర్జీ విన్నపము ప్రకారము కుందా వారి కండ్రిక – పాయకాపురం ఏరియా పరిధిలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి యొక్క విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే కాంక్షతో చుట్టుప్రక్కల ప్రజల యొక్క అభిప్రాయాన్ని మద్దంశెట్టి వీరాంజనేయులు సేకరించి యున్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగా గారి యొక్క విగ్రహ ప్రతిష్టకు కుందా వారి కండ్రిక – పాయకాపురం ఏరియా పరిధి ప్రజలు కూడా తమ పూర్తి అంగీకారాన్ని తెలిపియున్నారు. కావున స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి విగ్రహ ప్రతిష్టను ప్రతిపాదించుచున్నాను. (స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)

69/314- విజయవాడ 27వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులోని కోదండ రామాలయం ప్రక్కన గల సామాజిక భవనమును 2000-2005వ సంవత్సరములో విజయవాడ నగరపాలక సంస్థ అప్పటి 30వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికై డివిజన్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను (UGD) తీసుకురావడం, డివిజన్ అభివృద్ధికి సహకరించి, సేవలందించిన కీ.శే.శ్రీమతి పిల్లుట్ల ఈశ్వరమ్మ గారి పేరును పెట్టుటకు ప్రతిపాదన. ఇందుకుగాను వారి కుటుంబ సభ్యులు భవన అభివృద్ధికి గాను మూలనిధిని సమకూర్చగలవారమని తెలియజేసినారు. అక్కడి చుట్టుప్రక్కల పెద్దలు, స్థానికులు కూడా వారి పేరు పెట్టుటకు సమ్మతించినారు. కావున రజక సామాజిక భవనమునకు రజక సామాజిక వర్గానికి చెందిన కీ.శే. "శ్రీమతి పిల్లుట్ల ఈశ్వరమ్మ" గారి పేరు పెట్టుటకు ప్రతిపాదించుచున్నాను. (స్థానికుల సంతకాలతో కూడిన లేఖ జత పరచడమైనది.)

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

70/315- విజయవాడ నగరపాలక సంస్థ మరియు నగర ప్రజలు వినియోగించిన విద్యుత్తు బిల్లులపై ట్రూ అప్ ఛార్జీలు (విద్యుత్తు సర్దుబాటు ఛార్జీలు) రూపంలో అదనంగా విద్యుత్తు ఛార్జీలు వసూలు చేయు విధానమును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

71/316- విజయవాడ నగరంలో వివిధ డివిజన్లలో విద్యుత్తు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయు ప్రక్రియను వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

72/317- 24వ డివిజన్ లో ఇందుపల్లి జయరాజు వీధి, బొప్పూరి పురుషోత్తం వీధి లలో డ్రైనేజీ లైన్లు వేసినారు. వాటికి కనెక్షన్లు ఇవ్వలేదు. స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. కనుక, తమరు మా యందు దయ ఉంచి కనెక్షన్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

73/318- 24వ డివిజన్ లో స్థానిక ప్రజల ఇబ్బందులను గుర్తించి గతంలో ఫుడ్ కోర్ట్ రోడ్డు నందు మీ సేవ (89 సచివాలయము) ను కమ్యూనిటీ హాల్ క్రింద శాంక్షన్ అయినది. అప్పటి నుంచి ఆ సచివాలయమును ఖాళీ చేయలేదు. కనుక మా యందు, డివిజన్ ప్రజల యందు దయ ఉంచి ఆ సచివాలయం హాల్ ను ప్రజల కొరకు అప్పగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

## <u>ప్రత్యేక కమిటీల నుండి వచ్చిన ప్రతిపాదనలు</u>

***<u>లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.20, తేదీ.19-11-2024 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

74/319- 4వ డివిజన్ యందు పార్కులు అభివృద్ధి చేయుట గురించి :

1) L.I.C. Colony యందు "నెల్సన్ మండేలా పార్కు" యందు వాకింగ్ ట్రాక్ యందు యిసుక వేయటం మరియు పార్కు లో ఉన్నటువంటి పల్లపు ప్రాంతాలను మెరక చేయటం చేయవలయును.
2) Central Excise Colony యందు గల పార్కుకి, మెరక చేయటం మరియు ఉన్నటువంటి రూమ్స్ ని మరమ్మత్తులు చేయటం.
3) వెటర్నరీ కాలనీల యందు గల పార్కులో పల్లపు ప్రాంతాలను మెరక చేయటం మరియు టాయిలెట్స్ నిర్మించటం.
4) కమర్షియల్ టాక్సెస్ కాలనీ యందు గల తంగెళ్ళమూడి భాస్కర రావు పార్కు యందు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి బెంచీలు, ఆట వస్తువులు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.21, తేది.19-11-2024 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

75/320- 38వ డివిజన్ నందు 159 - సచివాలయం పరిధిలో గల నాగుల్ మీరా దర్గా వీధి నందు 1-3/10-1/2 డోర్ నెంబరు దగ్గరలో రెండు వీధి దీపాలు, రెండు విద్యుత్ స్థంభాలు ప్రజలకు అవసరమౌతున్నాయి. కావున, ప్రజల అవసరాల మేరకు విద్యుత్ దీపాలు, విద్యుత్ స్థంభములు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. 38వ డివిజన్ అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.22, తేది.19-11-2024 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

76/321- విజయవాడ 50వ డివిజన్ ఖాదర్ వీధి డోర్ నెం.7-8-1, మస్తాన్ వీధి డోర్ నెం.7-9-5 వద్ద; ఆలేటి వారి వీధి: 6-13/5-60; జోడు బొమ్మల వీధి డోర్ నెం.6-13/4-3 ల వద్ద కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి లైట్స్ బిగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ తంగిరాల రామిరెడ్డి, 17వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను లైటింగ్, పార్కుల అభివృద్ధి ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.23, తేది.19-11-2024 నందు సదరు ప్రతిపాదనను ఆమోదిస్తూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

77/322- 17వ డివిజన్లో కరెంటు పోల్స్ పాడైపోయినాయి. కొత్త పోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

4 పోల్స్ – 41-29/2-10 to 41-29/2-31 -- 1
41-29/2 - 1,
41-29/3 - 1
41-29/4 - 1.

***క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ:***

**శ్రీమతి కొండాయగుంట మల్లీశ్వరి, 27వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.42, తేది.19-11-2024 నందు సదరు ప్రతిపాదనను ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

78/323- 27వ డివిజన్ దుర్గాపురం సాంబమూర్తి రోడ్డులో నిర్మితమైన రజక కళ్యాణ మండపమునకు శ్రీమతి చిట్యాల ఐలమ్మ సామాజిక భవన్ గా నామకరణమునకు ప్రతిపాదన.

స్థానికుల అభ్యర్ధన మేరకు రజక కళ్యాణ మండపమునకు "శ్రీమతి చిట్యాల ఐలమ్మ సామాజిక భవన్" గా నామకరణము చేయుటకు ప్రతిపాదన చేయుచున్నాను.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.18, తేది: 29-06-2024 నందు వాయిదా వేయడమైనది మరియు తీర్మానము నెం.29, తేది: 17-08-2024 నందు స్థానికుల సంతకములతో కూడిన లెటర్ జతపరచి తదుపరి సమావేశము నందు పొందుపరచవలసినదిగా కోరడమైనది).

పై తీర్మానము ననుసరించి, స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపరచడమైనది.

**శ్రీమతి కుక్కల అనిత, 24వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.43, తేది.19-11-2024 నందు సదరు వీధులకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదన లోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

79/324- 24వ డివిజన్ సీతారామపురం లో ఒకే పేరుతో రెండు వీధులు ఉండుట వలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. అడ్రస్ చెప్పుకోవటానికి, బయట వారు వచ్చినపుడు తెలుసుకోవటానికి, కొరియర్ వాళ్ళు, ఆన్ లైన్ బుకింగ్ వాళ్ళు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు.

కావున, ఈ రెండు వీధులలో ఒకదానికి "డా. తిరుమలశెట్టి విజయశ్రీ వీధి" గా పేరు పెట్టవలెనని స్థానిక ప్రజలు పలుమార్లు స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చినారు. డా. తిరుమలశెట్టి విజయశ్రీ వారు అనేక సేవా కార్యక్రమములు మరియు బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేక కార్యక్రమములు చేసి ప్రజల మన్ననలను పొందియున్నారు. కావున మా ప్రాంత ప్రజల యందు దయ ఉంచి కడియాల వారి వీధి రెండు వీధులకు గాను ఒక దానికి "డా. తిరుమలశెట్టి విజయశ్రీ వీధి" గా పేరు పెట్టగలరని ప్రతిపాదించుచున్నాను.

**(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.38, తేది: 17-08-2024 నందు ఏ వీధికి ఏ పేరు పెట్టవలెనో డోర్ నెంబర్ లతో కూడిన స్థానికుల సంతకములతో కూడిన లెటరు జతపరచి తదుపరి సమావేశములో పొందుపరచవలెను).**

పై తీర్మానము ననుసరించి, డోర్ నెంబర్ లతో కూడిన లేఖను జతపరచడమైనది.

డోర్ నెం.33-14-1 నుండి 33-14-14 వరకు వున్న వీధికి "కడియాల వారి వీధి" గా మరియు డోర్ నెం.33-13-1 నుండి 33-13-14 వరకు వున్న వీధికి "డా. తిరుమలశెట్టి విజయశ్రీ వీధి" గా పేర్లు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.47, తేది.19-11-2024 నందు కల్యాణ మండపమునకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

80/325- 2వ డివిజన్ మాచవరం యారం వారి వీధిలో గల డా.అంబేద్కర్ భవన్ లోని కళ్యాణ మండపమునకు శ్రీ జ్యోతిరావ్ పూలే కళ్యాణ మండపంగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.152, తేది: 28-08-2024 నందు ప్రత్యేక కమిటికి రిఫర్ చేయడమైనది).

(స్థానికుల సంతకములతో కూడిన లెటర్ జతపరచడమైనది).

**<u>శ్రీమతి కంచి దుర్గ, 60వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.48, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

81/326- అజిత్ సింగ్ నగర్ 59వ డివిజన్ బ్లాక్ నెం.1 నకు తెలుగు బాప్టిస్ట్ చర్చి నుండి యార్డ్ రోడ్డు మొదలు వరకు "విశ్వనాథపల్లి వారి వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

(స్థానికుల సంతకములతో కూడిన లెటర్ జతపరచడమైనది).

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.50, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

82/327- విజయవాడ నగరంలో నివసిస్తున్న విద్యార్థులు మరియు యువతీ యువకులలో అంతర్లీనంగా ఉన్న క్రీడా, సాంస్కృతిక నైపుణ్యాన్ని బహిరంగపరచుటకు దోహదపడు విధంగా విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా "యువజనోత్సవాలు" నిర్వహణ జనవరి – ఫిబ్రవరి మాసము నాటికి నిర్వహించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.51, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

83/328- 2వ డివిజన్ మాచవరం యారం వారి వీధిలో గల డా.అంబేద్కర్ భవన్ నందు స్థానిక ప్రజల అభీష్టం మేరకు అంబేద్కర్ గారి విగ్రహం పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(స్థానికుల సంతకములను ప్రతిపాదనతోపాటు ఉంచడమైనది).

**<u>శ్రీ బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ M.L.A., గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.52, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

84/329- తెలుగు రంగస్థల మరియు చలన చిత్ర రంగాలలో తొలి తరానికి చెందిన సుప్రసిద్ధ నటులు, గాయకులు విజయవాడ నగరంతో సుదీర్ఘమైన అనుబంధం గల వారైన శ్రీ పువ్వుల సూరిబాబు, శ్రీమతి రాజేశ్వరి గార్ల కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వారి విగ్రహాలను ప్రతిష్ఠించుటకు విజయవాడ నగరపాలక సంస్థ వారి అనుమతిని ఇప్పించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

ఆ విశిష్ఠ దంపతులు పరిచయాలను, వారి వైభవాన్ని కన్నులకు కట్టే నాటి పత్రికలలోని చిత్రాలు మొదలైన వాటిని మీ పరిశీలనకై సమర్పించుచున్నాము. ఈ క్రమంలో అయ్యే ఖర్చునంతా వారి కుటుంబమే (పి.నాగహరి ప్రసాద్, 30.23-8-13, ఆదిశేషయ్య వీధి, సత్యనారాయణపురం, విజయవాడ సెల్:9849806320) భరించడానికి సిద్ధమని మనవి చేయుచున్నాను.
(పత్రికల లోని చిత్రాలను ఇందుతో జతపరచడమైనది.)

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.53, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

85/330- 7వ డివిజన్ బాడవపేట లోని గ్రంధిపో యేలివజ్రమ్ (37-8-1) ఇంటి దగ్గర నుండి చప్పిడి ప్రసన్న కుమార్ (37-8-12) ఇంటి వరకు “తాడేపల్లి ఇమ్మానియేల్ వీధి” గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(స్థానికుల సంతకాలతో కూడిన జాబితా జతపరచడమైనది)

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.54, తేది.19-11-2024 నందు కమ్యూనిటీ హాలు అసోసియేషన్ ఆధ్వర్యములో ఉన్నందున సదరు కమ్యూనిటీ హాలును నగరపాలక సంస్థకు స్వాధీన పరచిన యెడల తదుపరి చర్యలు తీసుకొనుటకు ఆమోదించడమైనది.</u>**

86/331- శ్యామ్ నగర్ కమ్యూనిటీ హాలు లో Zym Equipment చాలా పాత కాలము నాటివి. అవి పాడైపోయి జిమ్ చేసుకొనే వ్యక్తులకు ఇబ్బందిగా వుంది. కావున, వాటిని replace చేసి కొత్త పరికరములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.55, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

87/332- పద్మ విభూషణ్ N.G. ఆచార్య రంగా గారు ప్రముఖ పార్లమెంటేరియన్, స్వాతంత్ర్య సమర యోధుడు. ప్రపంచ రైతాంగ నేత, ఆర్థిక వేత్త, గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత మరియు సంఘ సంస్కర్త “ఆచార్య రంగా గారి విగ్రహము”ను Acharya N.G. Ranga Nagar లోని కార్పొరేషన్ స్థలములో పార్కు దగ్గర తూర్పు వైపున ఏర్పాటు చేయమని స్థానిక ప్రజలు / నివాసితులు అభ్యర్ధించగా ప్రతిపాదన చేయడమైనది. విగ్రహ ఏర్పాటు రంగా గారి ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేయుదురు.
(కాలనీ వాసుల సంతకములతో కూడిన లేఖను జతపర్చడమైనది).

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.56, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

88/333- గుణదల హరిజనవాడ డోర్ నెం.52-2-1 నుండి 52-2-25 వరకు డోర్ నెంబర్స్ గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. ఆ కాలనీ వాసులు మరియు పై వీధి డోర్ నెంబర్ల లో నివసించుచూ వారి కోరిక మేరకు ఆ కాలనీకి ఎనలేని సేవ చేసినటువంటి, హరిజనవాడ అభివృద్ధికి కృషి సల్పినటువంటి వ్యక్తి శ్రీ పొనుగుమాటి లక్ష్మయ్య గారి పేరు కాలనీ వాసులు అందరి కోరిక మేరకు పేరుపెట్టి, పొనుగుమాటి లక్ష్మయ్య గారిని గౌరవించవలసినదిగా ప్రతిపాదించుచూ ప్రతిపాదన ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.
(స్థానికుల సంతకములతో కూడిన లేఖను జతపర్చడమైనది).

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.57, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

89/334- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ మహంతీ పురం, పరశురామయ్య వీధిలో వున్న శ్రీ కస్తూరి సీతారామయ్య నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు కల్పించుటకు అవసరమైన క్రీడా పరికరాలు స్కూల్ ప్రక్కన వున్న ఖాళీ ప్రదేశము నందు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.59, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

90/335- శ్రీమతి ఉమ్మడి రమాదేవి, 61వ డివిజన్ కార్పొరేటర్ గారి ప్రతిపాదనలో గాళ్ళ వెంకయ్య నగర్, 3వ రోడ్డు నకు "కీర్తిశేషులు సిరిగిరి నాంచారయ్య" గారి పేరు పెట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించియున్నారు.

అందుపై క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారు తీర్మానము నెం.28, తేది: 29-6-2024 ద్వారా ఆఫీస్ రిమార్కులు కోరుచూ తీర్మానించియున్నారు.

**<u>ఆఫీస్ సూచన</u>** :

అందుపై టెక్నికల్ అధికారుల రిమార్కుల ప్రకారము భూమిపై పరిశీలన చేయగా, 61వ డివిజన్ నందలి గాళ్ళ వెంకయ్య నగర్, 3వ లైన్ డోర్ నెం.77-51/1A-15 నుండి 77-51/1A-24 గల వీధికి ఎటువంటి పేరు లేదనియు, సదరు వీధికి స్థానిక ప్రజలు "కీర్తిశేషులు సిరిగిరి నాంచారయ్య వీధి" గా నామకరణము చేయుటకు అంగీకారము తెలియజేసి యున్నారని, కావున గౌరవ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన ప్రకారము సదరు వీధికి "కీర్తిశేషులు సిరిగిరి నాంచారయ్య వీధి" గా పేరు పెట్టుటకు గాను ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము 1955 నందలి సెక్షన్-418 ననుసరించి గౌరవ కౌన్సిల్ వారి అనుమతి పొందవలసియున్నదనియు తెలియజేయుచూ క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ వారి ముందు ఉంచిన ఆఫీస్ సూచన చదవడమైనది.
**(ఆర్.సి.జి4-124125/2024)**

**<u>శ్రీమతి యర్రగోర్ల తిరుపతమ్మ, 64వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.60, తేది.19-11-2024 నందు సదరు వీధినకు గతములో ఏ పేరు లేని యెడల ప్రతిపాదనలోని పేరును ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

91/336- 64వ డివిజన్ పరిధిలో గల రాధా నగర్ లో ట్రాన్స్ ఫార్మర్ రోడ్డు అనగా 77-116-6 నుండి 77-116-1 మరియు 77-115-9 నుండి 77-115-12 డోర్ నెంబర్లు గల వీధిలో సొంత ఇల్లు కలిగి సుమారు 45 సంవత్సరముల నుండి బత్తుల మల్లయ్య గారు నివసిస్తూ మరణించినారు. కావున, వార్డు నందు పలు సమస్యలను పరిష్కరించడంలో ప్రధాన పాత్ర పోషించి,

స్థానిక నివాసితుల కనీస అవసరాలను తీర్చడం మరియు వార్డులోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో (ప్రభుత్వ అధికారుల ద్వారా) ఆయన తన వంతు కృషి చేసి వున్నారు. కావున, స్థానికుల కోరిక మేరకు సదరు డోర్ నెంబర్లు గల రోడ్డు నకు “కీర్తిశేషులు బత్తుల మల్లయ్య వీధి” గా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
(స్థానికుల సంతకములను ప్రతిపాదనతోపాటు ఉంచడమైనది)

***<u>రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ :</u>***

**<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.107, తేది.19-11-2024 నందు CC రోడ్డు ఆమోదించుచూ ప్లేవర్ బాక్సుల ఏర్పాటు కొరకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది.</u>**

92/337- 28వ డివిజన్ లోని సత్యన్నారాయణపురం నర్రా వారి వీధిలో రవీంద్ర భారతి స్కూల్ నుండి మారుతీ వ్యాయామశాల వరకు సి.సి. రోడ్డు మరియు రోడ్డుకు ఇరు వైపులా ప్లేవర్ బ్లాక్సులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.66, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 28వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.108, తేది.19-11-2024 నందు CC రోడ్డు ఆమోదించుచూ ప్లేవర్ బాక్సుల ఏర్పాటు కొరకు ఆఫీసు రిమార్కులు కోరడమైనది.</u>**

93/338- 28వ డివిజన్ లోని శ్రీ నగర్ కాలనీ 5వ లైన్ సి.సి. రోడ్డు పాడైపోయినది. కావున, సి.సి. రోడ్డుకు ఒక లేయర్ వేసి రోడ్డుకు ఇరు వైపులా ప్లేవర్ బ్లాక్సులు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.67, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.111, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

94/339- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు నూకాలమ్మ గుడి వీధి నుండి మద్దెల రాములమ్మ యింటి వీధి వరకు వున్న ప్రాంతంలో రిటైనింగ్ వాల్ లేకపోవడం వలన స్థానిక నివాస ప్రజలు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొనుచున్నారు.
కావున, పై తెలిపిన ప్రాంతములో రిటైనింగ్ వాల్ నిర్మాణము చేపట్టి పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.70, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 52వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.112, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

95/340- 52వ డివిజన్ పరిధిలోని సుబ్రహ్మణ్య స్వామి గుడి దగ్గర గల కొండ ప్రాంతములో గతములో నిర్మించిన గోడ (ఇటుక రాయి గోడ) శిధిలావస్థకు చేరినది. ఏ సమయంలో ఏమి జరుగుతోందో అని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. కావున, ఆ స్థానంలో కొత్తగా సిమెంట్ కాంక్రీట్ రిటైనింగ్ వాల్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.75, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.113, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

96/341- డివిజన్ పరిధిలోని దేవినేని నగర్ కొండ ప్రాంతములో గల యిళ్ళకు క్రాస్ రోడ్లు, సైడ్ డ్రైన్స్ సౌకర్యంతో కనెక్టింగ్ రోడ్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.79, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.114, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

97/342- 33వ డివిజన్ లో వున్న కొమ్ము వారి వీధి, పాప రాజు వీధి మరియు కావూరి వారి వీధులలో కొత్త రోడ్లు వేసినారు. తరువాత సైడ్ మార్జిన్ అలాగే వదలి వేయడం జరిగింది. దాని వలన నీరు నిలబడి ప్రజలకు చాలా ఇబ్బందికరముగా వున్నది. కావున, డివిజన్ లో వున్న రోడ్లకు సైడ్ ప్లేవర్ బ్లాక్స్ లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.
*(రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశపు తీర్మానము నెం.84, తేది: 17-08-2024 నందు వాయిదా వేయడమైనది).*

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.117, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

98/343- ఇటీవల కురిసిన వర్షాలకి విజయవాడ 50వ డివిజన్ నందు ఆకుల అన్నపూర్ణ గారి ఇంటి వద్ద కూలిన రిటైనింగ్ వాలును వెంటనే నిర్మించుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.118, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

99/344- 33వ డివిజన్ లోని ఆంధ్రరత్న పార్క్ నందు ఒక టాయిలెట్ మరియు వాచ్ మెన్ గది నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.120, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

100/345- 41వ డివిజన్ పరిధిలో గల పి.ఆర్.కె. బిల్డింగ్ రోడ్డు గుంటలు ఉండటం వలన స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అందువలన, 30" బి.టి రోడ్డు వేయగలరని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.121, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

101/346- భవానీపురం 41వ డివిజన్ పరిధిలో వాసవీ కళ్యాణ మండపం రోడ్డు నుండి హోల్ సేల్ మార్కెట్ వరకు గల రోడ్డు గుంటలుగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఈ దర్గా ప్లాట్ 60 అడుగుల బి.టి రోడ్డును నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మొహమ్మద్ ఇర్ఫాన్, 41వ వార్డు మెంబరు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.122, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

102/347- భవానీపురం 41వ డివిజన్ దర్గా ప్రాంతం హైవే ప్రక్కన ఉన్న ప్రధాన కాలువ రాళ్ళు విరిగి పడటం వలన పూడికలు ఏర్పడి నీటి ప్రవాహానికి ఇబ్బందిగా ఉంది. దీని వలన దర్గా ప్రాంతంలో మురికి నీరు చేరి, ఇళ్ళ లోకి వస్తున్నాయి. కావున ప్రధాన కాలువ పున:నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.123, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

103/348- 53వ డివిజన్ లోని సైకం వారి వీధి సిమెంట్ రోడ్డు ఎక్కువ భాగం గోతులుగా ఉండుటవలన మరియు గణపతిరావు రోడ్డు నిర్మించిన తరువాత వర్షపునీరు మొత్తం సైకం వారి వీధి తక్కువ ఎత్తులో ఉండుటవలన నీరు నిలిచిపోతుండుట వలన సైకం వారి వీధికి నూతన సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.124, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

104/349- విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం నందలి కౌన్సిల్ హాలు బిల్డింగ్ నిర్మాణము 2000 వ సంవత్సరములో పూర్తి చేయబడి నేటికి 24 సంవత్సరములు అయినది. అప్పటి నుండి బిల్డింగ్ కి ఎలాంటి మైనరు రిపేర్లు కూడా చేయబడలేదు.

1) ఇటీవల నూతనంగా నిర్మించబడిన 5 అంతస్తుల భవనం లోని 2వ అంతస్తుకి ఎయిర్ కండీషన్ కి సంబంధించిన పెద్ద సైజు కంప్రెసర్ల యూనిట్లు కౌన్సిల్ హాలు బిల్డింగ్ మొదటి అంతస్తు పై భాగంలో ఏర్పాటు చేయబడినవి. యిక్కడ కంప్రెసర్లు వాటర్, వర్షం నీరు నిల్వ వుండి మొదటి అంతస్తులోని కార్పోరేటర్ల కార్యాలయములోనికి స్లాబ్ లీకేజీలు ఏర్పడి వర్షపు నీరు పడుచున్నది.

2) అలాగే మొదటి అంతస్తుపై చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ కొన్ని ప్రాంతాలలో శిధిలావస్థకు చేరి పడిపోవుటకు సిద్ధంగా వున్నది.

కావున, పైన తెలిపిన 1, 2 ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించుటకు కౌన్సిల్ హాలు భవనమును తగిన రిపేర్లు వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.125, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

105/350- 22వ డివిజన్ లోని గంగానమ్మ గుడి దగ్గర లోని పాత బిల్డింగ్ లో శానిటరీ ఆఫీసు కలదు. ఆ భవనం శిధిలావస్థ కు చేరినది. కావున, కొత్త భవనం నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.126, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

106/351- 22వ డివిజన్ లోని గంగానమ్మ గుడి రోడ్డును నూతనంగా సి.సి. రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ తాటిపర్తి కొండా రెడ్డి, 22వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.127, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

107/352- 22వ డివిజన్ లోని కోత మిషన్ రోడ్డు పూర్తిగా పాడైపోయినది. కావున, నూతనంగా సి.సి. రోడ్డు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.129, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

108/353- Metropoliton Hotel వద్ద సైడ్ డ్రైన్స్ చాలా పెద్దగా వుండి, ఓపెన్ గా ఉన్నవి. అక్కడ వాహన చోదకులు స్పీడ్ గా వచ్చి అందులో పడుతున్నారు. అక్కడ సిల్ట్ తీయుటకు అనువుగా ఉండేందుకు వీలుగా ఒక Iron Grill ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.130, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

109/354- 33వ డివిజన్ లో వున్న వ్యాకరణం వారి వీధి జి.యస్. రాజు వీధి నుండి యన్.ఆర్.పి. రోడ్డు మధ్యలో వున్న రోడ్డు 30 సంవత్సరముల క్రిందట వేసినది. ఆ రోడ్డు పూర్తి గా పాడైపోయినది. దీనివలన ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున, ఈ రోడ్డు సి.సి. రోడ్డు వెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.131, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

110/355- 33వ డివిజన్ లోని కావూరి వారి వీధి సి.సి. రోడ్డు వెయ్యటం జరిగినది. కానీ రోడ్డుకి ఇరువైపులా వున్న మార్జిన్స్ ఫిల్ చేయలేదు. కావున, రోడ్డుకి ఇరువైపులా ప్లేవర్ బ్లాక్స్ వెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.132, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

111/356- 33వ డివిజన్ లో వున్న ఒగిరాల వారి వీధి 2022 వ సం.ములో సి.సి. రోడ్డు గా సగంవేసి ఆపివేశారు. కావున, ఆ రోడ్డును ద్రాక్షణ్యం వారి వీధి నుండి యన్.ఆర్.పి. రోడ్డు వరకు సి.సి. రోడ్డు వెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.133, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

112/357- 33వ డివిజన్ లో వున్న రామమందిరం వీధి జి.యస్. రాజు రోడ్డు నుంచి నాగేశ్వరరావు పంతులు వీధి వరకు వున్న రోడ్డు మొత్తం అమృత్ పథకం క్రింద పూర్తి గా త్రవ్వి వేయడం జరిగింది. అదే విధముగా మధ్యలో క్రాస్ రోడ్డు గా వున్న అబ్బూరి వారి వీధి జంక్షన్ వద్ద రోడ్డు మరీ ఎత్తుగా వున్నది. దీనివలన రామమందిరం రోడ్డు పూర్తిగా వర్షం వస్తే నీళ్ళు నిలబడిపోతాయి. పైగా అమృత్ పథకం వాళ్ళు పూర్తిగా రోడ్డును త్రవ్వడం వలన గుంటలు

పడినవి. కావున, జి.యస్. రాజు రోడ్డు నుంచి యన్.ఆర్.పి. రోడ్డు మధ్యలో గల రామమందిరం వీధి సి.సి. రోడ్డు వెయ్యటానికి ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.134, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

113/358- ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు 4వ డివిజన్ 75% వరకు మోకాలి లోతు నీటిలో ఒక వారం రోజులపాటు మునిగి వున్నది. దీనికి కారణం ఏ కాలనీలోను సరియైనటువంటి డ్రైన్స్ లేకపోవడం ప్రధానమైనటువంటి డ్రైన్స్ గుంట తిప్ప డ్రైన్, పుల్లేరు డ్రైన్, పంట కాలువ రోడ్డు డ్రైన్స్ సరియైనటువంటి విధానములో లేకపోవటం వలన మరియు పూడిక తీయకపోవడం వలన ఈ ముంపు ఏర్పడినది. కావున, ప్రధానమైనటువంటి డ్రైన్స్ లెవెల్స్ ప్రకారము నిర్మాణము కావించి, ఈ ప్రాంతాలను ముంపు నుండి కాపాడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.135, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

114/359- 4వ డివిజన్ యందు గల కాలనీలలో ఈ క్రింది ప్రధానమైన డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను :

1) మహానాడు రోడ్డు – నేషనల్ హై వే నుండి గుంటతిప్ప డ్రైన్ వరకు డ్రైన్ నిర్మాణము.
2) శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ మెయిన్ రోడ్డు యందు - N.H. సర్వీస్ రోడ్డు నుండి Ayush Hospital Road వరకు డ్రైన్ నిర్మాణము.
3) భారతీ నగర్ మెయిన్ రోడ్డు - యన్.హెచ్. సర్వీస్ రోడ్డు నుండి ఆయుష్ హాస్పిటల్ రోడ్డు వరకు డ్రైన్ నిర్మాణము.
4) వివేకానంద విగ్రహం రోడ్డు - శ్రీ నగర్ కాలనీ యందు డ్రైన్ నిర్మాణము.
5) గురునానక్ నగర్ రోడ్డు యందు N.H. Service Road నుండి ఆటోనగర్ వరకు డ్రైన్ నిర్మించవలసినదిగాను,
6) వెంకటేశ్వర నగర్, Central Excise Colony ల యందు డ్రైన్ నిర్మించవలసినదిగాను,
7) APIIC Colony యందు డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ జాస్తి సాంబశివరావు, 4వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.136, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

115/360- 4వ డివిజన్ యందు వివేకానంద విగ్రహము రోడ్డు సగ భాగము సిమెంట్ రోడ్డు వేసి, సగ భాగము వేయటం జరుగలేదు. సదరు రోడ్డు యందు అంబేద్కర్ కాలనీ వరకు వెళుతుంది. ఈ రోడ్డు ఆపి వేయుట వలన, ఏ మాత్రము వర్షము వచ్చిననూ రోడ్డు మీద నీరు నిలబడుతుంది. అదియును గాక, సగ భాగము సిమెంట్ రోడ్డు వేసి, మిగిలిన భాగము వేయక పోవుట వలన ఆక్షేపణగా వున్నది. కావున, మిగిలిన సగ భాగములో కూడా సిమెంట్ రోడ్డు వేయుటకు తగు చర్యలు గైకొనవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి అంబటిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.137, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

116/361- యారం వారి వీధి క్వారీ రోడ్డు మరియు సైడ్ డ్రైన్ పునర్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను .

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.138, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

117/362- పెయ్యల సుబ్బయ్య వీధి, మెట్టశీల సోమయ్య వీధిల లోని రోడ్లు, సైడ్ డ్రైన్లు శిధిలమై పోయాయి. వాటిని పునర్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.139, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

118/363- మసీదు వీధి 4వ రోడ్డు లోని యు.జి.డి శిదిలావస్థ కు చేరుకొని డ్రైనేజి వాటర్ బయటకు వస్తున్నది. కావున UGD వ్యవస్థను మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను .

**శ్రీమతి అంబడిపూడి నిర్మల కుమారి, 2వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.140, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

119/364- డివిజన్ పరిధిలోని బి.హెచ్. నగర్, ఎస్.టి. కాలనీ మరియు అంబేద్కర్ గారి విగ్రహం రోడ్డులో కొండ మీద అసంపూర్తిగా ఉన్న రోడ్లు సైడ్ డ్రెయిన్స్, రైలింగ్ సౌకర్యంతో నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.141, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

120/365- 9వ డివిజన్ లోని చేపల మార్కెట్ దగ్గర నుంచి రాఘవ నగర్ దర్శిపేట జంక్షన్ వరకు గల సైడ్ డ్రెయిన్ శిదిలమైనది. దానివలన 9వ డివిజన్ లోని నీరు బయటకు పారుదల లేక మురుగునీటితో నిండి దుర్గంధం వస్తున్నది. కావున కావున దానిని త్వరితగతిన నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.142, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

121/366- 9వ డివిజన్ లోని జాస్తి వారి వీధి చివర నుంచి కాల్వ కట్ట మీద అండర్ గ్రౌండ్ డ్రెయిన్ లైన్ లేదు. డ్రైన్ వాటర్ అందరూ కాలవల లోనికి వదులుతున్నారు. కావున డ్రైన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.143, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

122/367- 9వ డివిజన్ లోని గరికపాటి వారి వీధి నుంచి స్క్రూ బ్రిడ్జి వరకు గల కాల్వ కట్ట మీద రోడ్డు శిథిలమై చాలా చోట్ల గుంటలు పడి నడవటానికి ఇబ్బందిగా తయారైనది. కావున రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.144, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

123/368- 9వ డివిజన్ లోని మసీదు రోడ్డు చివర ఉన్న బందరు కాలువ కట్ట రోడ్డు అంచున ఉన్నటువంటి వాల్ నీటి ప్రవాహానికి మట్టి కొట్టుకు పోయి వాల్ పడిపోయినది. దీనివలన ఆనుకుని ఉన్న రోడ్డు మీద నడిచే వారికి ప్రమాదం ఏర్పడుతున్నది. కనుక వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.145, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

124/369- 49వ డివిజన్ కోండ్రు వారి వీధి నందు కొండ సగ భాగం వరకు ర్యాంప్ నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.147, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

125/370- వీరయ్య వీధి కొండ ప్రాంతములో కొంత మేర అనగా 21 అడుగులు రిటైనింగ్ వాల్ పనులు జరుగుచున్నవి. దాని మొత్తం 45 అడుగులు ఉంది. మిగతా 23 ఆడుగులు అసంపూర్తిగా వదలకుండా మిగతాది కూడా వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయకుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.148, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

126/371- 49వ డివిజన్ నందు గల 1) వందనం వారి వీధి, 2) చర్చి వీధి, 3) మురికిపూడి వారి వీధి, 4) కృపానందం వీధి, 5) బూదల వారి వీధి, 6) ట్యాంక్ వీధి, 7) మాతంగి జేమ్స్ వీధి, 8) ఎరువ ప్రకాశం వీధి, 9) కటికల ఆశీర్వాదం వీధి, 10) మేకల రమణయ్య వీధి, 11) ముప్పాళ్ళ కోటయ్య వీధి, 12) పెద్ది రాజు వీధి, 13) జగుపిళ్ళ రామారావు వీధి, 14) ఏనుగుల అంజయ్య వీధి, 15) రామాలయం వీధులలో సైడ్ కాలువలు, మెట్లు బాగా పాడైపోయినవి. వీటి స్థానంలో కొత్తగా సైడ్ కాలువలు, మెట్లు నిర్మించాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.149, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

127/372- మారుతీనగర్ కొండ ప్రాంతములో భాగి రత్తమ్మ గుడి పైన మెట్లు మరియు సైడ్ కాల్వలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను .

**<u>శ్రీమతి షేక్ రహమతున్నీసా, 38వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.150, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

128/373- 38వ డివిజన్ నందు DSM స్కూల్ ఎదురుగా గల 194 సచివాలయం పరిధి శానిటరీ కార్యాలయం పూర్తిగా శిధిలావస్థ లోకి వచ్చాయి. వాటిని పూర్తిగా కూల్చివేసి నూతన భవనములను నిర్మించి ప్రజలకు మరియు 38వ డివిజన్ అభివృద్ధిలో తోడ్పడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.151, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

129/374- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ పరశురామయ్య వీధిలో వున్న శ్రీ కస్తూరి సీతారామయ్య నగరపాలక సంస్థ పాఠశాలకు వంట గది నిర్మాణం ప్రారంభించి అర్థాంతరంగా నిలుపుదల చేసినారు. దీని వలన మధ్యాహ్నం భోజన పథకమునకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున, వెంటనే వంట గది నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.152, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

130/375- 7వ డివిజన్ సున్నపు బట్టీల సెంటర్, జర్నలిస్ట్ కాలనీలో చాలా సంవత్సరముల క్రితం రోడ్డు నిర్మించడం జరిగినది. కానీ యిప్పుడు ఆ రోడ్డు చాలా కృంగిపోయినది. కావున, కొత్తగా సిమెంట్ రోడ్డు (సి.సి. రోడ్డు) నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మెరకనపల్లి మాధురి, 7వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను రోడ్లు, డ్రైన్లు, వంతెనలు, భవనాల నిర్మాణ ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.153, తేది.19-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

131/376- 7వ డివిజన్ మొగల్ రాజపురం మధు గార్డెన్ సెంటర్ దగ్గర చైతన్య స్కూల్ ప్రక్కన చాలా సంవత్సరముల క్రితం రోడ్డు నిర్మించడం జరిగినది. కానీ ఇప్పుడు ఆ రోడ్డు అధ్వాన్నముగా కృంగిపోయి వర్షపు నీరు మరియు డ్రైనేజ్ నీరు ఆ రోడ్డు మీద నిల్వ వుండటం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, కొత్తగా సిమెంట్ రోడ్డు (సి.సి. రోడ్డు) నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

***<u>మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ:</u>***

**<u>శ్రీ వల్లూరి యన్.డి.యస్. సత్యన్నారాయణ మూర్తి, 33వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.48, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

132/377- 33వ డివిజన్ లో అమృత్ పథకం ద్వారా నీరు ప్రజలకు అందిస్తామని ప్రతి సందులో త్రవ్వి లైన్ వెయ్యటం జరిగినది. కానీ ఆ పని ఇప్పటివరకు పూర్తి కాలేదు. దాని వలన ఏ ఒక్క ఇంటికీ నీరు సరిగ్గా రావడం లేదు. ప్రజలకు మంచి నీరు కూడా సరిగ్గా రాని పరిస్థితి నెలకొని వుంది. వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటర్ లైన్ కనెక్షన్స్ యిచ్చి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.50, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

133/378- 49వ డివిజన్ లో వాతావరణం విపత్కర పరిస్థితిలో సరిగ్గా మంచినీరు అందించలేక పోవటం జరుగుతుంది. అలాంటి పరిస్థితిలో మంచి నీరుకి ప్రజలు ఇబ్బందులు పడకుండా చేతి బోరులు అన్ని వీధులలో వేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 49వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.51, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

134/379- 49వ డివిజన్ లో ఫ్రైజర్ పేట ఏరియాలో ఉన్న రిజర్వాయర్ చుట్టూ సరైన కాంపౌండ్ వాల్ గేటు లేకపోవటం వలన 11 MG మరియు 8 MG రిజర్వాయర్ మూతలు తీసి ఉంటున్నాయి. జరగరానిది ఏదైనా జరిగితే నగరపాలక సంస్థ బాధ్యత వహించాల్సి వస్తుంది. కావున రిజర్వాయర్ చుట్టూ ఎత్తులో కాంపౌండ్ వాల్ ముళ్ళ కంచెతో పాటు గేటు నిర్మించాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.52, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

135/380- మారుతీనగర్ రామాలయం (పెద్దది) వద్ద CC రోడ్డు శాంక్షన్ అయినది. ఆ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైన్ బాగా ఇబ్బందిగా ఉంది. ఆ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైన్ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీ వియ్యపు అమర్ నాథ్, 6వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.53, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

136/381- 6వ డివిజన్ లో మ్యాన్ హెూల్స్ పై మూతలు బాగా దిబ్బతిన్నాయి. వాటిని తీసి కొత్త మూతలు వేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను. సుమారు 20 బిళ్ళల మూతలు కావలసి ఉంటుందని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చెన్నుపాటి కాంతిశ్రీ, 9వ వార్డు మెంబరు గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.54, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

137/382- 9వ డివిజన్ లోని చేపల మార్కెట్ నుండి స్క్రూ బ్రిడ్జి వరకు గల కాల్వ కట్ట మీద ఉన్నటువంటి మంచినీటి పైపు లైన్ శిధిలమైపోయి రిపేర్లు ఎక్కువగా వచ్చుచున్నవి. ODA సమయములో వేసినది. కావున కొత్త లైను వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.55, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:**

138/383- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ లో పాడైపోయిన బోరింగ్ పంపుల స్థానంలో కొత్త బోరింగ్ పంపులు ఏర్పాటు చేయాలనీ ప్రతిపాదించడమైనది. అవసరమైన ప్రాంతాలలో కొత్త బోరింగ్ పంపులు ఈ క్రింద తెలిపిన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన:

1. ఆర్.సి.యం. స్కూల్ వెనుక భాగం ప్రాంతములో బోరింగ్ పంపు.
2. వాటర్ ట్యాంక్ రోడ్డులో బోరింగ్ పంపు.
3. అప్పల స్వామి వీధిలో బోరింగ్ పంపు.

పైన తెలిపిన ప్రాంతాలలో నూతన బోరింగ్ పంపులు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబర్ మరియు CPM ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటీ సమావేశము నందు ప్రవేశపెట్టగా, వారి తీర్మానము నెం.57, తేది.20-11-2024 నందు ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది:</u>**

139/384- విజయవాడ నగరపాలక సంస్థ 50వ డివిజన్ మహంతీపురం అబ్దుల్ ఖాదర్ సెంటర్ వద్ద మంచినీటి సమస్య పరిష్కారానికై బోరింగ్ పంపు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు,
కో-ఆప్టెడ్ మెంబర్లకు
మరియు ఎక్స్-అఫీషియో మెంబర్లకు,
గౌరవ మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గార్లకు.

నకలు: అందరు సూపరింటెండెంట్లకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) for the Council Meeting Dt.29-11-2024**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

***

**శ్రీ జాస్తి సాంబశివరావు, 4 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

140/385- విభజిత ఆంధ్రప్రదేశ్ కు రెండోవ పర్యాయం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి భాధ్యతలు చేపట్టిన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, విజయవాడ నగరంలో ఇటీవల వచ్చినటువంటి వరదలు, భారీ వర్షాలతో విజయవాడ నగరంలో ఉండే ప్రజలకు అత్యవసర సేవలు, తోడ్పాటును వయస్సును లెక్కచేయకుండా పగలు రాత్రి కృషి సల్పినటువంటి ముఖ్యమంత్రి, నగరపాలక సంస్థ, రెవిన్యూ అధికారులు మరియు ప్రభుత్వ సిబ్బందితో కలసి పనిచేసినటువంటి ముఖ్యమంత్రి వరద బాధితులకు సంపూర్ణ సహాయ సహకారములు అందించుటయే కాకుండా ప్రభుత్వం తరపున ఆర్థిక, వస్తు, సేవలు రూపేణా చేయూత నిచ్చిన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విజయవాడ నగర ప్రజలు తరపున నగరపాలక సంస్థ అద్వర్యంలో పౌర సన్మానము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

141/386- ఇటీవల కురిసినటువంటి భారీ వర్షములకు 4వ డివిజన్ యందు అనేకమైనటువంటి కాలనీలు వారం రోజులపాటు మోకాలి లోతు నీటి యందు మునిగి ఉన్నవి. దీనంతటకీ ప్రధాన మయినటువంటి కారణం సరైనటువంటి డ్రెయిన్స్ లేకపోవటం, ఉన్నటువంటి డ్రెయిన్స్ సక్రమముగా పనిచేయకపోవటం, భవిషత్తు లో ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా ఈ క్రింది ప్రధానమైన రోడ్ల యందు డ్రెయిన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) మహానాడు రోడ్డు, 2) భారతి నగర్ మెయిన్ రోడ్డు, 3) గురునానక్ రోడ్డు, 4) ఎ.పి.ఐ.ఐ.సి కాలనీ యందు 5) పంటకాలువ రోడ్డు డ్రెయిన్ 6) పుల్లేరు డ్రెయిన్స్ నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ చన్నగిరి రామమోహనరావు , 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

142/387- 32వ డివిజన్ లో శానిటరీ ఆఫీస్ క్రొత్తగా నిర్మించడం జరిగింది. దానికి ఒకవైపు ప్రహరీ గోడ లేకపోవుటవలన రాత్రులందు త్రాగుబోతులు అడ్డగా మరియు అసాంఘిక కార్యక్రమములకు నిలయంగా మారింది. అలాగే శానిటరీ సిబ్బంది వాడుకొనుటకు మరుగుదొడ్లును నిర్మించినా నీటి సరఫరా లేనందున అవి వృధాగా పడి ఉన్నవి. కనుక ప్రహరీ గోడ నిర్మాణము మరియు నీటి కొరకు బోరు పంపు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

143/388- కోటి రూపాయల వ్యయంతో అల్లూరి సీతారామరాజు పార్క్ "బండ్" పెంచి అభివృద్ధి చేయుటకు శంకుస్థాపన జరిగినది. అది జరిగి 8 నెలలు కావస్తున్నా ఇంతవరకు పని ప్రారంభించలేదు. వెంటనే పనిని ప్రారంభించి అతి సుందరమైన పార్క్ గా అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తున్నాను.

**శ్రీమతి కంచి దుర్గ , 60వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

144/389- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు జంద్యాల దక్షణమూర్తి హై స్కూల్ నందు గత ప్రభుత్వంలో నాడు-నేడు పథకం క్రింద నూతన భవన నిర్మాణాలు చేపట్టారు. పూర్తిగా నాణ్యత లేకుండా నాసిరకంగా భవన నిర్మాణం జరిగింది. ఇందులో ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ అవినీతికి పాల్పడినాడు. కావున దానిపై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

145/390- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు కొన్ని చోట్ల నీటి సమస్య కలదు. కావున 10 చోట్ల బోర్లు వెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

146/391- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు ఎక్సెల్ ప్లాంట్ JnNURM అపార్ట్ మెంట్స్ సుమారు 1000 కుటుంబాలు వివిధ ప్రాంతాల నుండి సంవత్సరం క్రితం ఈ ప్రాంతానికి రావడం జరిగింది. ఈ ప్రాంతములో జనాభా పెరగడం వలన పారిశుద్ధ్య కార్మికుల కొరత ఏర్పడింది.

కావున జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని నూతనంగా 15 మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

147/392- 60వ డివిజన్ వాంబే కాలనీ నందు శారదా స్కూల్ మరియు ప్రక్క రోడ్డు నందు నూతన కరెంటు స్థంబాలు మరియు లైట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ మహాదేవు అప్పాజీరావు, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

148/393- విజయవాడ నగరంలోని పురాతనమైన అవుట్ ఫాల్ డ్రెయిన్స్ లో ఒకటైన గాంధీ హిల్ అవుట్ ఫాల్ డ్రెయిన్ కు సంబంధించి రైల్వే ట్రాక్ క్రింద ఉన్న రెండు మార్గాలలో ఒక మార్గము ఎక్కువ శాతం సిల్ట్ తో నిండిపోయి ఉండుట వలన, మురుగునీరు పారుదల వేగముగా సాగటంలేదు. దీనివలన 37, 53, 51వ డివిజన్ల లో మురుగునీరు సైడ్ కాలువలలోను మరియు మెయిన్ కాలువల లోను నిల్వ ఉండుట వలన ఇబ్బందిగా ఉంది. కావున ఈ సమస్య పరిష్కారానికి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి మైలవరపు రత్నకుమారి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

149/394- 44వ డివిజన్ కొండబడి స్కూల్ ఆవరణలో నగరపాలక సంస్థ అధ్వర్యములో నడుపుతున్న నైట్ షెల్టర్ కారణంగా ప్రాంత ప్రజలు నివాసముంటున్న వారు స్కూల్ చిన్న పిల్లలు 1 నుండి 5వ తరగతి పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన, భయభ్రాంతులకు గురు అవుతున్నారు. ఈ నైట్ షెల్టర్ లో ఎటువంటి అడ్రసు ప్రూఫ్ లు లేని వ్యక్తులు ఉండుట వలన ఎలిమెంటరీ స్కూల్ పిల్లలను తల్లిదండ్రులు స్కూలుకు పంపించడానికి భయభ్రాంతులతో సంకోసిస్తున్నారు. ఈ నైట్ షెల్టర్ విండోస్ స్కూల్ విండోస్ ఎదురు ఎదురుగా ఉండుట వలన పిల్లలు ఎదురు ధూమపానం, మత్తు పదార్ధాలు సేవించటం వలన పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురి అవుచున్నారు. ఈ నైట్ షెల్టర్ గురించి గతంలో కౌన్సిల్ నందు పెట్టటం జరిగినది. ఈ విషయం కార్పొరేషన్ అధికారులు నాకు స్పీడ్ పోస్ట్ ద్వారా రెండు నెలలలో తరలిస్తామని లెటర్ రూపములో తెలియజేసారు.

కానీ ఇప్పటికీ ఎటువంటి చర్యలు లేకపోవటం వలన నైట్ షెల్టర్ లో ఉన్న వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాల నుండి మాకు విముక్తి కల్పించవలసిందిగా కోరుచున్నాను. గతములో స్పందన కార్యక్రమములో స్థానిక ప్రజలు మున్సిపల్ కమిషనర్ గారి మరియు అధికారుల దృష్టిలో వినతి పత్రం ద్వారా తెలియజేయటమైనది. అధికారులు దయ వుంచి 100 సంత్సరాల ప్రాధాన్యత ఉన్న స్కూల్ పిల్లలను స్థానిక ప్రజల యిబ్బందులను దృష్టిలో ఉంచుకొని వేరే చోటకు తరలించవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను..

150/395- 44వ డివిజన్ లేబర్ కాలనీలో అప్పటి కార్మికుల శాఖ వారు కార్మికులకు ఇళ్ళను ఇవ్వడం జరిగినది. వాటిలో న్యూ లేబర్ కాలనీలో 1983వ సం.లో ఎటువంటి ఫౌండేషన్ లేకుండా 6 భవనములను నిర్మాణం చేయడం జరిగినది. ఒక్కొక్క భవనమునకు 8 పోర్షన్లు చొప్పున నిర్మించి అప్పటి కార్మికులకు ఇవ్వడం జరిగినది. అప్పటినుండి ఇప్పటి వరకు వాటిలో 40 కుటుంబాలు నివాసము ఉండటం జరిగినది. ఆ యొక్క భవనములు ప్రస్తుతము శిధిలావస్థలో ఉన్నందున స్థానిక నివాసము ఉంటున్న ప్రజలకు భయాందోళన కలుగుచున్నది. మొన్న వరదలలో మొదటి అంతస్తు వరకు నీరు రావడంతో నానిపోయి భవనము పడిపోయిన విధముగా ఉండటం వలన పేద కుటుంబాలు భయపడుచూ బ్రతుకుతున్నారు. ఈ యొక్క విషయాన్ని కౌన్సిల్ ద్వారా అధికారులకు తెలియపరుచుచున్నాను. దీని మీద తగు చర్యలు తీసుకుని స్థానిక నివాసం ఉంటున్న కుటుంబాలకు రక్షణ కల్పించవలసినదిగా అధికారులను కోరడమైనది.

**<u>శ్రీ మునునూరు సుబ్బారావు, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు :</u>**

151/396- 3వ డివిజన్ ESI హాస్పటల్ మరియు post office సెంటర్ నుండి గుణదల సెంటర్ వరకు గల రోడ్డు చాలా చిన్నదిగా ఉండి 4 వీలర్స్, 2 వీలర్స్ మరియు భారీ వాహనములు కూడా చాలా పెద్ద సంఖ్యలో వెళుతున్నందు వలన Accidents అవుచున్నాయి.

కావున సదరు పుల్లేరు కట్ట రోడ్డుకు అత్యవసరముగా భావించి 60’ రోడ్డుగా వెడల్పు చేసి ప్రజల ప్రాణాలు కాపాడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

152/397- TDR బాండ్లు ఇచ్చే విషయములో స్థల యజమానులే దాన పత్రమును వారి స్వంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలనే నిబంధనను రద్దు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బాపటి కోటిరెడ్డి, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

153/398- 43వ డివిజన్ పరిధిలో గల ఊర్మిళా సుబ్బారావు నగర్ మెయిన్ రోడ్డు లో Drainage Manholes కొత్తగా వేసిన రోడ్డుకు down లో ఉన్నవి. వెంటనే Drainage Manholes చూసి height పెంచి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

154/399- 43వ డివిజన్ పరిధిలో వాటర్ పైప్స్ leakage ఎక్కువగా ఉన్నవి. Leakage వలన నీరు ఎక్కువగా వృధాగా పోవుచున్నవి. ఈ విషయం మీద యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

155/400- 43వ డివిజన్ పరిధిలో పందులు ఎక్కువగా ఉన్నవి. పందులు ఎక్కువగా ఉండటం వలన చిన్న పిల్లలు, ముసలి వారి మీద దాడి చేస్తున్నాయి. గతంలో చాలాసార్లు చెప్పటం జరిగింది. తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారు. వీటి మీద పర్మినెంట్ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

156/401- 43వ డివిజన్ పరిధిలో కుక్కలు ఎక్కువగా ఉన్నవి. గతంలో కుక్కల విషయం మీద చాలాసార్లు కౌన్సిల్ లో పెట్టటం జరిగింది. ఈ విషయం మీద తగు నిర్ణయం తీసుకోగలరు. వీధి కుక్కల వలన ప్రజలు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. ముఖ్యముగా ప్రజల మీద పడి కరుస్తున్నాయి. వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ అడపా శేషగిరి, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

157/402- విజయవాడ నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగము నందు ఏమైనా టైటిల్ ట్రాన్స్ఫర్ కానీ / సబ్-డివిజన్ కానీ / క్రొత్తగా పన్ను విధించవలెనంటే ERP మాడ్యూల్స్ నందు అప్లికేషన్ అప్రూవల్ కొరకు సచివాలయ సెక్రటరీ నుండి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వారికి వీరి నుండి రెవెన్యూ ఆఫీసరుకు, వీరి నుండి అసిస్టెంట్ కమీషనరుకు వీరి నుండి డిప్యూటీ కమీషనరుకు పంపవలసి వున్నది. కానీ ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ నందు రెవెన్యూ విభాగములోని మూడు సర్కిల్స్ నందు రెవెన్యూ ఆఫీసర్ లేనందున డైరెక్టుగా అప్లికేషన్ ను రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుండి అసిస్టెంట్ కమీషనరుకు పంపుట జరుగుచున్నవి.

విజయవాడ నగరపాలక సంస్థ, రెవెన్యూ విభాగములో 2,30,000 అసెస్మెంట్లు ఉన్నందున, ప్రతి అసెస్మెంటును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయుట అసిస్టెంట్ కమీషనర్లకు పని భారం ఎక్కువై సరి అయిన పరిశీలన జరుగుటలేదు. సదరు అసిస్టెంట్ కమీషనర్లతో పాటుగా రెవెన్యూ ఆఫీసర్స్ ఉన్నట్లయితే క్షేత్ర స్థాయిలో ప్రతి అసిస్టెంట్ ను పర్యవేక్షణ చేసి నగరపాలక సంస్థకు ఆదాయం పెంచుటకు అవకాశం కలదు.

ప్రస్తుత నగర విస్తీర్ణం పెరిగినందున మరియు క్షేత్ర స్థాయిలో ప్రతి అసెస్మెంట్ పర్యవేక్షణ చేయుటకు గాను రెవెన్యూ విభాగములోని మూడు సర్కిల్స్ నందు రెవెన్యూ ఆఫీసర్లను నియమించవలసి వున్నది. ప్రస్తుతం విజయవాడ నగరపాలక సంస్థ యందు ఒక రెవెన్యూ ఆఫీసర్ పోస్టు, ఒక అకౌంటెంట్ పోస్టు, ఒక అడిషనల్ అకౌంటెంట్ పోస్టులు ఉన్నందున వీరి ముగ్గురును మూడు రెవెన్యూ సర్కిల్స్ నందు రెవెన్యూ ఆఫీసర్లుగా నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి శివశక్తి నాగేంద్ర పుణ్యశీల, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

158/403- 34వ డివిజన్ నందు గల మ్యాంగో మార్కెట్ వారి వెహికల్స్ డివిజన్ రహదారి అయిన ప్రభాస్ కాలేజీ రోడ్డు లోకి రాకుండా మరియు Market నందు డంప్ చేయబడిన వెహికల్స్ "0 లైను" నుండి "5వ లైను" వరకు park చేయకుండా కఠిన చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

159/404- విజయవాడ నగర పరిధిలోని 64 వార్డులలో Sanitation Workers కొరత యున్నది. గత ప్రభుత్వం VMC అభ్యర్థన మేరకు 150 మందిని Out Sourcing పద్ధతిలో అనుమతి ఇవ్వటం జరిగింది. మరి ఇప్పటివరకు ఎందుకు తీసుకోలేదు. త్వరితగతిన ప్రస్తుత ప్రభుత్వానికి కొరతను, ఇబ్బందిని తెలియజేసి అనుమతిని పొంది ఈ సమస్యను త్వరితగతిన తీర్చేలా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

160/405- 34వ డివిజన్ నందు గల Mango Market లో Fire వారి నుండి కాని VMC నుండి కాని ఎలాంటి అనుమతులు లేకుండా AC Godowns maintain చేస్తున్నారు. అవి ప్రమాదకరం కనుక వాటిని మూయించే దిశగా చర్యలు తీసుకోగలరని ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బోయి సత్యబాబు, 50వ వార్డు మెంబరు & CPM ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

161/406- విజయవాడ నగరంలో పలు ప్రాంతాలలో మంచినీరు సప్లయి బురద రంగులో సప్లయి కావడం వలన ప్రజలు ఆ నీటిని పరిశీలించి తీవ్ర భయాందోళనలకు గురి అవుచున్నారు. కావున నగరంలో సప్లయి అగుచున్న నీటిని పరీక్షలు నిర్వహించి కాలుష్యమును నివారించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

162/407- విజయవాడ నగరంలో సప్లయి చేయబడుచున్న మంచినీరు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా సరిపోవకపోవటం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ప్రతి రిజర్వాయరు నుండి సప్లయి చేయబడుచున్న మంచినీరు ఆ డివిజన్ స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా సరిపోవు మోతాదులో సప్లయి చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ నెలిబండ్ల బాలస్వామి (బాల), 23వ వార్డు మెంబరు & TDP ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

163/408- విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 121 పార్కులు ఉన్నాయి. ఈ పార్కులలో షుమారు 214 మంది గత 25 సం. నుండి పని చేస్తున్నారు. వీరిని "క్లీన్ ఎన్విరాన్మెంట్" వర్కర్స్ గా గుర్తించి G.O.Ms.No.36 ప్రకారం వేతనాలు పెంచవలసినదిగా కోరుతున్నాము. వీరికి ప్రస్తుతం 15 వేలు వేతనం APCOS ద్వారా చెల్లించుచున్నారు. G.O. ప్రకారం 21 వేల రూపాయలు చెల్లించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

164/409- విజయవాడ సింగ్ నగర్ "ఎక్సెల్" ప్లాంటు లో వరదల సమయములో వచ్చిన షుమారు 20 వేల టన్నుల చెత్త (మల్టీబుల్ గ్యార్బేజ్) పేరుకుపోయి ఉంది. ఈ చెత్తను గతంలో జక్కంపూడికి తరలించేవారు. ప్రమాదం జరిగి చెత్త కనుక ఫైర్ అయితే చుట్టు ప్రక్కల ప్రజలు చాలా ఇబ్బంది పడతారు. కావున ఈ 20 వేల టన్నుల మల్టీబుల్ చెత్తను జక్కంపూడికి తరలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి పుప్పాల నరసకుమారి, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

165/410- విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ నందు క్రీడలకు కేటాయింపులు చేయటం జరిగినది. అధికారులు వెంటనీ స్పందించి యూత్ ఫెస్టివల్ నిర్వహించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>ది.29-11-2024 శుక్రవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

166/411- శ్రీమతి సి.హెచ్. పుష్పశేషు కుమారి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ (బిల్లుకలెక్టరు) వారి దరఖాస్తు నందు తన భర్త బి. రామ కామేశ్వరరావు టి.సి.యస్. పాస్ పోర్టు ఆఫీసు, విజయవాడ నందు ఐ.టి. ఇన్ చార్జిగా పనిచేయుచున్నారని, తన కుటుంబము అంతా విజయవాడ నందు నివాసము ఉంటున్నారని, గత రెండు సంవత్సరములుగా తాను విడిగా ఉంటున్నానని మరియు తన అత్తయ్య గారికి హార్ట్ స్ట్రోక్ వచ్చిందని వారికి 2 స్టంట్స్ వేసారని అందుపై తన కుటుంబానికి తన అవసరము ఉన్నదని అందుపై తనను కాకినాడ నగర పాలక సంస్థ నుండి

విజయవాడ నగర పాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని తమ దరఖాస్తు తేది.27.05.2023 ద్వారా అడిగియున్నారు.

అందుపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు తమ లేఖ Lr.Roc.No. 22/147/2023/N-SEC, dt: 26.10.2023 నందు శ్రీమతి సి.హెచ్. పుష్పశేషుకుమారి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ (బిల్లుకలెక్టరు) గారిని కాకినాడ నగర పాలక సంస్థ నుండి విజయవాడ నగర పాలక సంస్థకు మానవతా దృకృధంతో బదిలీ చేయవలసినదిగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నమెంట్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ వారిని కోరియున్నారు.

పై అంశంపై రీజినల్ డైరెక్టర్ కం అప్పిలేట్ కమీషనర్ మరియు వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు అప్పాయింటింగ్ అథారిటీ వారు తమ లేఖ Lr.Roc.No.1305/2023/A5, dt: 02.01.2024 ద్వారా విజయవాడ నగర పాలక సంస్థ కౌన్సిల్ తీర్మానముతో పంపవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున, శ్రీమతి సి.హెచ్. పుష్పశేషుకుమారి, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ (బిల్లుకలెక్టరు), కాకినాడ నగర పాలక సంస్థ నుండి విజయవాడ నగర పాలక సంస్థకు బదిలీ కోరినందున సదరు బదిలీ రీజినల్ డైరెక్టర్ కం అప్పెలేట్ కమీషనర్ మరియు వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలకు అప్పాయింటింగ్ అథారిటీ (Rule no. 5 in G.O.Ms.No. 286, dt: 07.11.2019 (MA&UD) వారి పరిధిలో ఉన్నందున, బదిలీపై తగు నిర్ణయము తీసుకొనుటకు గానూ వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.WS.S1-100734/2024)

167/412- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో గల 9వ డివిజన్ లోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు తూర్పు వైపున గల డోర్ నెంబర్ 40-25-79 నుండి శ్రీ హర్ష అపార్ట్మెంట్ వరకు అవుట్ ఫాల్ డ్రెయిన్ శిధిలావస్త పరిస్థితిలో వుండటం వలన ప్రవాహము లేదు. ఇటీవల కొంత భాగము నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) వారు సబ్ వే డ్రెయిన్ వరకు నిర్మించి వున్నారు. మిగతా డ్రెయిన్ భాగము నిర్మించవలసియున్నది. పూర్తి డ్రెయిన్ నిర్మించక పోవటం వలన ప్రవాహము లేక వర్షపు నీరు నేరుగా డ్రెయిన్ ద్వారా బందర్ కాలువ లో కలువక పోవటం వలన వర్షపు నీరు డ్రెయిన్ లో మరియు సర్వీస్ రోడ్డు మీదకు వచ్చి నిలువ వుండి పోయి పాదచారులుకు మరియు వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుచున్నది మరియ నీరు పారుదల లేక నిలువ వుండి దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

నీరు నిల్వకుండ మరియు నీటిపారుదల సౌకర్యం మెరుగు పరుచటకు నేషనల్ హైవే సర్వీస్ రోడ్డు తూర్పు వైపున శిధిలావస్త లో వున్న డ్రెయిన్ ను నూతనం గా నిర్మించవలసినదిగా ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSRను అనుసరించి రూ. 65.95 లక్షలకు ఖర్చు అంచనా వేయబడినది.

| Sl.No. | Name of the Work | Est Amt in rupees |
|---|---|---|
| 1 | Construction of RCC Drain in NH Service Road E/S from Dr No.40-25-79 to Sri Harsha Apartment in 9th Division. (Rc.EE3-111463/2024) | 65.95 లక్షలు |
| | Total | 65.95 లక్షలు |

పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు మరియు e-ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలుచుటకు అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E4-111463/2024)

168/413- విజయవాడ నగర పాలక సంస్థ వర్క్సు డివిజన్ -3 స్థానిక 8 డివిజన్ నందు పాత 5-13 బస్ రూట్ సర్వీస్ రోడ్డు నుండి ఏ. ఎస్ రామారావు రోడ్డు వరకు ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ సుమారు 30 సంవత్సరాలు క్రితం అప్పటి జనాభాకు అనుకూలంగా నిర్మించబడింది. ప్రస్తుతం ఉన్న మెయిన్ డ్రెయిన్ డివిజన్ అవసరాలకు సరిపోవుట లేదు మరియు ప్రస్తుతం ఉన్న డ్రెయిన్ పూర్తిగా పాడైపోవడంతో పాటు వర్షం కురిసినపుడు కొండ ప్రాంతము నుండి వచ్చు వర్షం నీరు మరియు పరిసర ప్రాంతముల నుండి వచ్చు నీరు డ్రెయిన్‌లో కి పొంగి పొర్లుతూ ఇళ్లలోకి చేరి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది.

ఇటీవల నగరపాలక సంస్థ కమిషనర్ గారు, డివిజన్ కార్పొరేటర్ గారి అభ్యర్ధన మేరకు ఈ రోడ్డు ను పరిశీలించగా డివిజన్ కార్పొరేటర్ మరియు స్థానిక ప్రజలు ఈ డ్రైనును త్వరగా నిర్మించాలని వారు కోరియున్నారు. ఇందు నిమిత్తం ప్రతిపాదనలను తయారుచేయమని అధికారులను అదేశించియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశములను అనుసరించి కొత్త డ్రెయిన్ కు అంచనాలను తయారుచేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing Strom Water Drain along 5-13 Bus Route from Service Road to A.S.Rama Rao Road in 8th division. | 93.08 |
| | **Total** | **93.08** |

పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ 93.08 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులలో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు గాను అనుమతి కోరుతూ కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.
(Rc.EE-III- 118283/2024)

169/414- విజయవాడ నగరపాలక సంస్థ, వర్క్సు డివిజన్ -3 పరిధిలో ఓల్డ్ 2వ డివిజన్ నందు పూర్తి అయిన పని "Rationalization of water supply distribution network under 1000kl capacity ELSR at Srinivasa Nagar Bank Colony" నకు సంబంధించి సదరు కాంట్రాక్ట్ సంస్థ వారు అయిన M/s Jain Irrigation Systems ltd, Hyderabad వారు పూర్తి అయిన పని తాలూకా రూ.50,40,000 లను తమకు విజయవాడ నగరపాలక సంస్థ వారు చెల్లించలేదు అని గౌరవ హైకోర్టు వారిని ఆశ్రయించగా ఇందు నిమిత్తమై గౌరవ హైకోర్టు వారు సదరు సంస్థకు ఇవ్వవలసిన రూ.50,40,000లను మూడు నెలల కాలపరిమితి పై చెల్లించవలసిందిగా WRIT PETITION No.30846 OF 2023, dt:21-02-2024 నందు ఆదేశములు జారీచేయడం జరిగినది . సదరు హైకోర్ట్ కాపిని జతపరచడమైనది.

తదుపరి తెలియజేయునది ఏమనగా సదరు పని JnNURM స్కీం కింద చేయడం జరిగినది. సదరు స్కీమును భారత కేంద్ర ప్రభుత్వము వారు 2016-17 ఆర్ధిక సంవత్సరము నుండి ముగించినందున సదరు స్కీము క్రింద ఉన్న నిధులు కేటాయించుటకు వీలు పడదని చీఫ్ సెక్రెటరీ MA & UD డిపార్ట్ మెంటు వారు మెమో నెం.196235/UBS/2023, తేది:24-02-2023 నందు తెలుపుతూ సదరు స్కీము క్రింద అవసరమగు మొత్తమును స్థానిక సంస్థ యొక్క నిధుల నుండి భరించవలసినదిగా సూచించియున్నారు.

అందుకై W.P.No.30846/2023 నందు గౌరవ హై కోర్టు వారు జారీ చేసిన ఉత్తర్వులు మరియు స్పెషల్ చీఫ్ సెక్రెటరీ MA&UD వారి సూచనల మేరకు M/s Jain Irrigation Systems ltd, Hyderabad వారికి చెల్లించవలసిన రూ.50,40,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ

జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను అనుమతి కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.
(Rc.EE-III - 148569/2008)

170/415- కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, గుంటూరు, వారు సర్కులర్ నెం. Proceedings Roc.No.1175034/2020/Q2, Dt.29-02-2024 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు 15వ ఆర్థిక సంఘ నిధులు 2022-23 సంవత్సరమునకు (వాటర్ సప్లై & సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు) నకు గాను **మొత్తము రూ.65,00,00,000/-** కేటాయించినారు. సదరు నిధులతో నీటి సరఫరాకు, సీవరేజుకు సంబంధించిన పనులు మరియు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు / శానిటేషన్ కు సంబంధించిన పనులు చేపట్టవలసినదిగా తెలియచేసినారు. అందుపై పనులు ప్రతిపాదించి సదరు ప్రతిపాదనలు **(A.D.P.)** పరిపాలన మంజూరు నిమిత్తము ప్రభుత్వము వారికి సమర్పించవలసియున్నది.

ఇంకా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కోసం SBM 2.0 కాంపోనెంట్ కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ (SAC) రోడ్ స్వీపింగ్ మెషీన్ల సేకరణను ప్రతిపాదించింది మరియు ULB వాటాను 15వ FC గ్రాంట్ల క్రింద 2022-23 సంవత్సరానికి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెక్టార్ నుండి సమకూర్చవలసియునది.

కావున ఈ క్రింది తెలిపిన విధముగా నిర్దిష్టమైన ప్రతిపాదనలు పనియొక్క పేరు మరియు వాటి అంచనా విలువతో సమర్పించడమైనది.

| Sl. No. | Name of the Sector | Description of Item | Estimate Cost Rs. in Lakhs |
|---|---|---|---|
| 1 | Sewerage & Septage Management | Rejuvenation and upgradation of existing STPs to NGT norms (to be dovetailed to Sewerage Projects under AMRUT 2.0) | 2000.00 |
| 2 | Sewerage & Septage Management | Providing Sewer Network along with HSCs in uncovered areas of Vijayawada City (to be dovetailed to Sewerage Projects under AMRUT 2.0) | 683.00 |
| 3 | Water Supply | Providing Water supply facilities like Construction of Intake well, Pipelines, Pump Sets and ESLRs & GLSR,s in Vijayawada Municipal Corporation (to be dovetailed to Water Supply Projects under AMRUT 2.0) | 2927.00 |
| 4 | Water Bodies Rejuvenation | Diversion of Wastewater / Sewage Outlets to the nearby STPs (Krishna River & Budameru Rivulet) (to be dovetailed to Water Bodies Rejuvenation Projects under AMRUT 2.0) | 150.00 |
| | | **SUB TOTAL** | **5760.00** |
| 5 | Solid Waste Management | Procurement of Road Sweeping Machines under SBM (U) 2.0 (to be dovetailed to SAC as Solid Waste Management Component under SBM (U) 2.0) | 241.00 |
| | | **SUB TOTAL** | **241.00** |
| | | **GRAND TOTAL** | **6001.00** |

